

కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 01 జూన్, 2025 16 పేజీలు


# రేపటి నుంచి స్లాట్ బుకింగ్...

- సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలు
- స్లాట్ బుకింగ్ ప్రక్రియతో రిజిస్ట్రేషన్ సులభం
- కార్యాలయాల వద్ద నిరీక్షణకు తెర

ప్రజలకు సమర్థవంతంగా వేగంగా పారదర్శకంగా సేవలను అందించేందుకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ఆధునీకరిస్తున్నారు. డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్ల కోసం గంటల తరబడి నిరీక్షించే పని లేకుండ సులబంగా అయ్యేలా కార్యాలయాలను తీర్చిదిద్దుతున్నారు. స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలో చేపట్టిన సంస్కరణల్లో బాగంగా జూన్ రెండవ తేది నుంచి అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విదానానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.

సిరిసిల్ల బ్యూరో, మే 31, ప్రభాతవార్త




16లో

# రాజన్న ఆలయ కోడెల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

అకాల వర్షాలు, అనారోగ్య కారణాలతో 8 కోడెలు మృతి

తిప్పాపూర్ గోశాలలో ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

16లో

## ప్రైవేట్ ఆస్పత్రులు నిబంధనలు పాటించాలి

స్కానింగ్ సెంటర్ల పై ప్రత్యేక నిఘా ఉంచాలి

గర్భవతుల లిస్టు తయారు చేయాలి

ఆశ వర్కర్లు ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించాలి

జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

16లో




























# తెలుగు పండిట్ ఐదు రోజుల వృత్యంతర శిక్షణ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

*జగిత్యాల రూరల్ ప్రభాతవార్త*

జగిత్యాల మండలం రూరల్ ధరూర్ క్యాంప్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగిత్యాల జిల్లా తెలుగు పండిట్ ఉపాధ్యాయుల ఐదు రోజుల వృత్యంతర శిక్షణ ముగింపు కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల నైపుణ్యం అనుగుణంగా బోధన చేయాలని విద్యార్థులకు ఉపాధ్యాయులు ఆదర్శంగా ఉండి ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకొని విధముగా తీర్చిదిద్దాలన్నారు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ను పెంచేలా బీద మధ్యతరగతి ప్రజలు చదివే పిల్లలకు ప్రైవేట్ కి దీటుగా ఉపాధ్యాయులు బోధన చేయాలని ప్రతి ఉపాధ్యాయుడు కాలానికి అనుగుణంగా నూతన సాంకేతికత నేర్చుకొని విద్యను బోధించాలన్నారుగురువులు విద్య తో పాటు విద్యార్థులకు సంస్కృతి సాంప్రదాయాలు చెడు అలవాట్ల పట్ల అవగాహన కల్పించాలని అన్నారు ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారనీ అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించడం సైన్స్ ల్యాబ్ లు మంజూరు చేయటం జరిగిందని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగడానికి ఉపాధ్యాయుల పాత్ర



కీలకమన్నారు ఈ కార్యక్రమంలో డిఇఓ రాము నాయక్ మాజీ కౌన్సిలర్ శ్రీలత రామ్మోహన్ రావు కోర్సు డైరెక్టర్ బాసిత్ ఎస్ ఓ రాజేష్ ఎస్ ఆర్ పి మనోహర్ చారి ఉపాధ్యాయ సంఘం నాయకులు నరేందర్ రావు ప్రసాద్ రావు డి ఆర్ పి శివ ప్రసాద్ ఉపాధ్యాయులు కటకం నరేందర్ సూర్య నారాయణ సంద రాజేందర్ గంగన్న బాపు రహీం సంధ్యారాణి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# ధూమపానం ఆరోగ్యాన్ని నాశనం చేస్తుంది

## జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*



ధూమపానం ఆరోగ్యాన్ని నాశనం చేస్తుందని జిల్లా వైద్యాధికా ప్రమోద్ కుమార్ పేర్కొన్నారుప్రపంచ ధూమపానం వ్యతిరేక దినోత్సవం శనివారం పురస్కరించుకొని స్థానిక ఐడిఓసి కార్యాలయం నుండి ఐఎంఏ హాల్ వరకు ప్లకార్డులు చేతపట్టుకుని ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ ధూమపానం వ్యతిరేక దినోత్సవం, అంటే ఇది ప్రతి సంవత్సరం మే 31వ తేదీన జరుపబడుతుంది.ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) ఈ దినాన్ని ప్రవేశపెట్టిన ప్రధాన ఉద్దేశ్యం – ధూమపానం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలపై ప్రజల్లో అవగాహన పెంచడం, మరియు ఈ వ్యసనాన్ని వదిలేసేందుకు ప్రోత్సహించడం.ధూమపానం... అనేది కేవలం ఒక అలవాటు కాదు, అది మన ఆరోగ్యాన్ని నాశనం చేసే ఒక మానసిక, శారీరక బానిసత్వం అని వివరించారు. జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ ధూమపానంతో కలిగే నష్టాల గురించి వైద్య సిబ్బంది ప్రజల్లో విస్తృతమైన అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్సీడీ డాక్టర్ అర్చన మాట్లాడుతూ సిగరెట్, గుట్కా, బీడీ వంటి పదార్థాల్లో నికోటిన్ అనే విషపదార్థాలు ఉంటాయి.ఇవి ఊపిరితిత్తుల క్యాన్సర్, హార్ట్ అటాక్, స్ట్రోక్, నోటి క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు దారితీస్తాయి.పాసివ్ స్మోకింగ్ వల్ల ధూమపానం చేయని వారు కూడా అంటే ధూమపానం సేవించే వారి పక్కన ఉన్న వారు కూడా బలవుతుంటారు – ముఖ్యంగా చిన్నారులు, గర్భిణులు, వృద్ధులు. ధూమపానం వ్యసనానికి బానిస అయిన సమాజం: మన దేశంలో ప్రతి సంవత్సరం లక్షలాది మంది ఈ వ్యసనంతో ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రభుత్వం ఎంత అవగాహన కల్పించినా, ఇంకా ఈ వ్యసనం నుండి బయటపడలేని వారు అనేకమంది. అనంతరం ఐఎంఏ హాల్లో జరిగిన సమావేశంలో వక్తలు మాట్లాడుతూ ప్రజలను చైతన్యపరిచే విధంగా ఆరోగ్య సిబ్బంది కార్యక్రమాలను ముందుకు తీసుకు వెళ్లవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్, డాక్టర్ ఎన్ శ్రీనివాస్, డాక్టర్ అర్చన, ఐఎంఏ జనరల్ సెక్రెటరీ డాక్టర్ ఎ శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి



డాక్టర్ కోటగిరి సుధీర్, సామాజిక కార్యకర్త తౌటు రామచంద్రం, డిపిఓ రవీందర్, ఏ ఎం ఓ సత్యనారాయణ, ఆరోగ్య విస్తీర్ణం అధికారులు శ్రీధర్, రాజ్నేశ, ఎన్ సి డి కోఆర్డినేటర్ లు మురళీధర్, శ్యామ్ ,హెల్త్ ఎడ్యుకేటర్ కటుకం భూమేశ్వర్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా చట్టాలపై ఉపాధ్యాయులకు అవగాహన సదస్సు

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త*




:మహిళల రక్షణ,వారి చట్టాలపై అవగాహన లక్ష్యంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మహిళల పై జరిగే నేరాలపై పోలీసులకు సంప్రదించవలసిన తీరుపై, షీ టీం, భరోసా సెంటర్ యొక్క పనితీరు గురించి జిల్లా కేంద్రం లోని జెడ్పిహెచ్ఎస్ స్కూల్ , ధరూర్ క్యాంప్ లో ప్రభుత్వ ఉపాధ్యాయులకు జరుగుతున్న శిక్షణ కార్యక్రమంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భం గా బరోసా కేంద్రం, షీ టీం వారు పిల్లలు, మహిళలు అనుభవించే వేధింపులు, హింసకు చట్ట పరంగా ఉన్న పరిష్కారాలను వివరించారు. అవసరమైనప్పుడు పోలీసుల సహాయాన్ని తీసుకోవాలంటూ సూచించారు. నేరుగా సంప్రదించలేను వారు షీ టీం నెంబర్ కి 8712670783 సంప్రదించాలని అన్నారు. ఉపాధ్యాయులు సమాజాన్ని మోల్డ్ చేసే ముఖ్యమైన స్థంభాలని అభివర్ణించారు. పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మహిళా చట్టాలు, లైంగిక వేధింపుల నివారణ చట్టం (పి ఓ సి ఎస్ ఓ ఆక్ట్), వంటి చట్టాలపై అవగాహన కలిగించాలన్నారు.ఉపాధ్యాయులు విద్యార్థుల నైతిక అభివృద్ధికి మద్దతుగా ఉండాలని వారు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటిని చట్టబద్ధంగా పరిష్కరించే దిశగా ముందడుగు వేయాలన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో సి సి ఎస్ ఎస్.ఐ రవీందర్ , భరోసా సెంటర్ కోఆర్డినేటర్ అనూష , సపోర్ట్ పర్సన్స్ సుజాత ,సౌజన్య మహిళా కానిస్టేబుల్ లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# గ్రామాల వారిగా భూభారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం 2025 అమలుపై గ్రామ సభల నిర్వహణ

*జగిత్యాల రూరల్ ప్రభాతవార్త*

జగిత్యాల మండలం రూరల్ గ్రామాలలో గ్రామాల వారిగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం 2025 పై పలు గ్రామాలో 2025 జూన్ 3 తేదీన చలిగల్ 4వ తేది అంతర్గాం 05 వ తేదీ పొరండ్ల 06వతేదీ తాటిపల్లి 09 వ తేదీ కల్లెడ 10 వ తేదీ వెల్దుర్తి 11 వ తేదీ పొలాస 12 వ తేదీ మోరపెల్లి 13 వ తేదీ ధర్మారం16 వ తేదీ కండ్లపల్లి 17 వ తేదీ జాబితాపూర్ 18వ తేదీ నర్సింగాపూర్ 19 వ తేదీ తిమ్మాపూర్ 20 వ తేదీ లక్ష్మీ మ్మపూర్ గ్రామాలలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు గ్రామ సభలు నిర్వహించనున్నారు

# నేషనల్ హైవే 65 పై అదుపుతప్పి ఆటో బోల్తా సంఘటనా స్థలంలోనే ఆటో డ్రైవర్ మృతి

*జగిత్యాల రూరల్ ప్రభాతవార్త*

జగిత్యాల మండలం రూరల్ తక్కలపల్లి గ్రామ శివారులో రోడ్డు ప్రమాదం జరిగింది వివరాలు ఇలా ఉన్నాయి వెలుగొండ గ్రామం బుగ్గారం మండలానికి చెందిన గంధం రాజన్న తండ్రి చిన్నన్న వయస్సు 42 సంవత్సరాలు శనివారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో కూరగాయలు కొని అమ్మేందు తన ఇంటి నుండి జగిత్యాల కూరగాయల మార్కెట్ కు ఆటో ను నడుపుకుంటూ వస్తున్న క్రమంలో తక్కల్లపల్లి గ్రామ శివారు లోని ఎన్ హెచ్ 63 రోడ్డుపై నిద్రమత్తులోకి జారుకోవడంతో ఆటో అదుపు తప్పి పూర్తిగా కుడి వైపు వెళ్లి రోడ్డు కింద ఆటో బోర్లా పడి తలకు చాతిలో బలమైన గాయాలు అవడంతో ప్రమాద స్థలంలోనే ఆటో డ్రైవర్ గంధం రాజన్న మరణించినాడు అతని భార్య గంధం లక్ష్మి ఫిర్యాదు చేయడంతో జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

# జిల్లాలో అవతరణ వేడుకలకు

*జగిత్యాల టౌన్ ప్రభాత వార్త.*

.జగిత్యాల జిల్లా కేంద్రంలో జూన్ 2న అధికారికంగా నిర్వ హించే తెలంగాణ రాష్ట్ర అవ తరణ దినోత్సవ వేడుకలకు, తెలంగాణ ప్రభుత్వ నియమిత ఎన్నారై అడ్వయిజరీ కమిటీకి చెందిన నలుగురి బృందాన్ని ప్రోట కాల్ తో ఆహ్వానించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణం యం చింది.!!జగిత్యాల జిల్లాకు చెందిన ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి, సభ్యులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, చెన్నమనేని శ్రీనివాస రావు, గుగ్గిల్ల రవిగౌడ్ లను జగిత్యాల జిల్లాలో జరిగే అధికారిక కార్యక్రమాలతో పాటు, జూన్ 2న



జరిగే వేడుకలకు ఆహ్వానించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ కు సూచిస్తూ తెలంగాణ ప్రభుత్వ కార్యదర్శి (జీఏడి పొలిటికల్) ఎం. రఘునందన్ రావు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.!!ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు... గల్ఫ్ కార్మికుల సంక్షేమం, సమగ్ర ఎన్నారై పాలసీ పై అధ్యయనం చేయడానికి రెండేళ్ల కాలపరిమితితో ఎన్నారై అడ్వయిజరీ కమిటీని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ 10న జి.ఓ. విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ కమిటీలో వైస్ చైర్మన్ తో సహా నలుగురు జగిత్యాల జిల్లా వాసులకు చోటు దక్కడం విశేషం.!!

# మద్యానికి బానిసై యువకుడు ఆత్మహత్య

*మానకొండూర్, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని కొండపలకల గ్రామానికి చెందిన కుక్క (40) అనే యువకుడు మద్యానికి బానిసై ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుని మృతి చెందినట్లు శనివారం తెలిపారు. మానకొండూర్ సిఐ సంజీవ్ తెలిపిన వివరాల ప్రకారం.. కొండపలకల గ్రామానికి చెందిన కుక్క రమేష్ గత కొంతకాలంగా మద్యానికి బానిసై ఏలాంటి పనులు చేయడం లేదని రమేష్ మద్యం కు పూర్తిగా బానిసైనాడు. భార్య కుక్క లత గదిలోకి వెళ్లి చూడగా రమేష్ ఇంట్లోని దూలానికి చీరతో ఉరివేసుకొని కనిపించాడు వెంటనే కిందకు దించి చూడగా అప్పటికే మృతి చెందాడు. సమాచారం మేరకు స్థానిక పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. మృతుడి భార్య లత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. మృతుడికి కుమారుడు ఉన్నాడు. మృతుడు రమేష్ మద్యానికి బానిసై మృతి చెందడంతో కుటుంబం రోడ్డున పడింది. కుటుంబ సభ్యుల రోదనలు పలువురిని కంటతడి పెట్టించాయి.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే

**-ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ**

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండలం పెద్దాపూర్, బాలరాజు పల్లి, కుమ్మరి కుంట, కీచులాటపల్లి, కాచాపూర్ గ్రామాల్లో శనివారం రోజున సీసీ రోడ్లు, డ్రైనేజిలు,పాఠశాల ప్రహరీ గోడ,వివిధ కుల సంఘాల భవనాల నిర్మాణల కోసం రూ 1 కోటి 35,00,000/ లక్షల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన అనంతరం ఇందిరమ్మ లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేసి ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో పేదలను పట్టించుకోకుండా ఇండ్లు మంజూరు చేయలేదని తెలిపారు.ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన ప్రకారం అధికారంలోకి వచ్చిన వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు దశలవారీగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్టు చెప్పారు.ఇందులో భాగంగానే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నట్టు తెలిపారు.అర్హులైన అందరికీ ఇండ్లను మంజూరు చేస్తామని,మలిదశలోనూ అర్హులైన వారిని గుర్తించి ఇండ్లు ఇప్పిస్తామన్నారు.గతంలో తడిసిన వడ్లను సెంటర్లలో కొనుగోలు చేయించిన సందర్భం లేదని,తాను తడిసిన వడ్లను సైతం కొనుగోలు చేయించి మిల్లులకు తరలిస్తున్నట్లు చెప్పారు.ఎలాంటి కటింగులు లేకుండా వడ్లు కొనుగోలు చేసిన ఘనత తమకే దక్కుతుందన్నారు.అప్పటి పాలకులకు,తమకు ఉన్న తేడాను గమనించాలని ఆయన కోరారు.ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వాటిని పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో





వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గండు సంజీవ్,దూళికట్ట సింగిల్ విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాల్ రావు,లోక జలపతి రెడ్డి,బొజ్జ శ్రీనివాస్,బొద్దుల లక్ష్మణ్,దారబోయిన నర్సింగ్ యాదవ్,కొమ్మ పోచాలు,తాసిల్దార్ స్వర్ణలత,ఆర్ ఐ భవాని ప్రసాద్,ఎంపీ ఓ అనిల్ రెడ్డి,హౌసింగ్ ఎంపిఓ,గొట్టిముక్కల రవీందర్ రెడ్డి,ఈర్ల స్వామి,బండి స్వామి,దండే వెంకటేశం,పొన్నం రమేష్,మార్కెట్ డైరెక్టర్లు,మాజీ సర్పంచ్ లు,ఎంపీటీసీలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గల్ఫ్ కార్మికులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**- తెలంగాణ గల్ఫ్ సమితి కార్మిక సంఘాన్ని చూస్తే గర్వంగా ఉంది**

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

వేములవాడ, ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం గల్ఫ్ కార్మికులకు అండగా ఉంటుందని, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కట్టుబడి తూచా తప్పకుండా అన్ని విధాల ఆదుకుంటుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ గల్ఫ్ సమితి ఖతార్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను వేలాది మంది కార్మికుల మధ్యలో ఘనంగా జరుపుకున్నారు. ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఖతార్ మినిస్టర్ ఆఫ్‌లేబర్ ఖలీద్ మొహమ్మద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఖండంతరాలు దాటిన




తెలంగాణ బిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీకగా కుల మత బేధాలు లేకుండా అందర్నీ ఏకం చేసి ఒక వేదికపైకి తీసుకొస్తూ తెలంగాణ సాంస్కృతిక, సంప్ర దాయాలను పెంపొందిస్తూ అనేక సామాజిక సేవలు అందిస్తూ ముందుకు సాగుతున్న తెలంగాణ గల్ఫ్ సమితి కార్మిక సంఘాన్ని చూస్తుంటే గర్వంగా ఉందని అన్నారు. ఖతార్ లేబర్ మినిస్టరీ రిప్రజెంటివ్ ఖాళీ మహమ్మద్ గల్ఫ్ సమితి చేస్తున్న సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఎన్ఆర్ఐ గల్ఫ్ అధ్యక్షులు, గల్ఫ్ అడ్వైజర్ కమిటీ మెంబర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి, గల్ఫ్ బోర్డు అడ్వైజరీ కమిటీ మెంబర్ గుగ్గిళ్ల రవి గౌడ్, ఎస్సీబిఎఫ్ అధ్యక్షుడు శానవాజ్, అడ్వైజర్ చైర్మన్ కోడూరి శివప్రసాద్, ఐసిసి అడ్వైజర్ చైర్మన్ బాబు రాజన్న, తెలంగాణ గల్ఫ్ సమితి గౌరవ అధ్యక్షులు సుందరగిరి శంకర్‌గౌడ్, ఎస్సీబిఎఫ్ ఉపాధ్యక్షుడు రషీద్ మహమ్మద్, జనరల్ సెక్రటరీ దీపక్ శెట్టి, సెక్రటరీ జాఫర్, మినీషిప్ అమర్ సింగ్, ఐసిసి నుంచి సంస్కృత కార్యదర్శి నందిని అబ్బ గౌని, ఐసిసిమెంబర్ వెంకప్ప, ఐసిసి కార్యవర్గ సభ్యులు దీపక్ చుక్కల, సోమరాజు, తెలుగు సంఘాల అధ్యక్షుడు హరీష్‌రెడ్డి, సుధ శ్రీరామోజుల నరసింహమూర్తి, అబ్బాగౌని శ్రీధర్, తెలంగాణ గల్ఫ్ సమితి కార్యవర్గ సభ్యులు సంధ్యారాణి, ఎల్లయ్య, వెంకటేష్, మనోహర్, ప్రీతిష్, రజిత రెడ్డి, రాకేష్, ప్రసాద్ నిమ్మల, రాజేశ్వర్, అడ్వైజర్ చైర్మన్ కృష్ణ కుమార్, ఎల్లయ్య, చింతకుంట మహేందర్, గడ్డి రాజు, కృష్ణాశ్రీరామోజు, ప్రియ, గోలి శ్రీనివాస్ తదితరులున్నారు.

# ఓదెలలో పోచమ్మ విగ్రహ ప్రతిష్ట

**దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రంలో ఎస్సారెస్పీ డి 86 కెనాల్ సమీపంలో పోచమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఇందులో భాగంగా రెండు రోజుల నుండి వేద పండితుల బృందంచే వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించినారు శనివారం మంగళ హారతులతో ఆలయానికి వచ్చిన దంపతుల చే వేద పండితులు హోమాల కార్యక్రమంతో పాటు నిత్య అర్చనలు, జాయాదులు, సుముహూర్తమున యంత్ర విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పాల్గొని మొక్కలు సమర్పించుకున్నారు ప్రాణ ప్రతిష్ట, బలిహారం, పూర్ణహుతి, కుంభ ద్వాసన, మహాదాశీర్వచనము తీర్థ ప్రసాదాలు స్వీకరించినాడు అనంతరం బొడ్రాయి కి పాలభిషేకం చేసినారు డప్పు చప్పులతో పంబాలవారి జమటుక్క చప్పుళ్ల తో సాయంత్రం జోగు కార్యక్రమాన్ని నిర్వహించి అంగరంగ వైభవంగా శివసత్తుల పూనకాలతో మహిళలు బోనాలతో ఆలయానికి చేరుకొని పోచమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకుని ప్రత్యేక పూజలు చేసినారు ఈ విగ్ర ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, డాక్టర్ కే సతీష్, కనికి రెడ్డి సూరి, పర్షి, రామ్, సదయ్య ,నరసయ్య, సారయ్య ,అనిల్ ,ప్రభాకర్, మల్లేశం, పరమేశ్వర్, మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## నేరాలు-దారుణాలు

# ఏసిబి వలలో అవినీతి చేప

**- 15 వేలు లంచం తీసుకుంటుండగా సర్వేయర్ పట్టివేత**

సిరిసిల్ల బ్యూరో, మే 31, ప్రభాతవార్త ః



ఏసిబి వలలో ఓ అవినీతి చేప చిక్కుకుంది. లంచం తీసుకుంటుండంగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టు పడ్డాడు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఎల్లారెడ్డిపేట సర్వేయర్ నాగరాజు లంచం తీసుకుంటుండగా ఏసిబి అధికారులు పట్టుకున్నారు. శనివారం సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చంద్రంపేట రైతు వేదిక వద్ద సర్వేయర్ నాగరాజు 15 వేలు లంచం తీసుకుంటుండగా అధికా రులు దాడి చేసి పట్టుకున్నారు. ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్‌కు చెందిన జక్కాపురం మల్లేశం అనే రైతు భూమి కొలతల పంచనామా ధృవీకరణ పత్రం కోసం సర్వేయర్ లక్ష రూపాయల డిమాండ్ చేయగా గతంలోనే 22 వేలు నాగరాజుకు ఇచ్చినట్లు బాధితుడు తెలిపాడు. మళ్ళీ డబ్బులు ఇచ్చే సమయంలో మల్లేశం ఏసిబి అధికారులను ఆశ్రయించగా రైతు వేదిక వద్ద పదిహేను వేల రూపాయలు తీసుకుంటుండగా నాగరాజును పట్టుకున్నారు. ఏసిబి దాడులు జిల్లాలో కలకలం రేపుతున్నాయి. నాగరాజును ఏసిబి అధికారులు అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఐదుగురికి జైలు శిక్ష.. జరిమానా

చందుర్తి మే 31 ప్రభాతవార్త:



డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఐదుగురికి రెండు రోజుల జైలు శిక్ష, 2000 రూపాయల జరిమాన విధించినట్లు చందుర్తి ఎస్సై అంజయ్య తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపిన వారికి వేములవాడ మెజిస్ట్రేట్ ప్రవీణ్ కుమార్ జైలు శిక్షతోపాటు జరిమాన విధించినట్లు తెలిపారు, మెట్‌పల్లికి చెందిన రమేష్, బావసాయిపేట గ్రామానికి చెందిన సయ్యద్ జానీ, ఇబ్రహీంపట్నంకు చెందిన రంజిత్, తిప్పాయపల్లికి చెందిన పర్శరాములు, చందుర్తి మండల కేంద్రాని కి చెందిన పిట్టల రమేష్ కు డ్రంక్ అండ్ డ్రైవ్ లో 2,000 జరిమానాలతో పాటు రెండు రోజులు జైలు శిక్ష విధించినట్లు ఎస్సై అంజయ్య తెలిపారు, ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడిపితే ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందన్నారు, వాహ నాలు నడిపేవారు మద్యం సేవించవద్దని కోరారు.

# రూ.40వేల జరిమానా చెల్లింపు

ముత్తారం, ప్రభాతవార్త:



బైండోవర్ నిబంధనలను అతి క్రమించిన మల్హర్ రావు మండలం ఆడ్వాలపల్లి గ్రామానికి చెందిన బానోతు రాజశేఖర్ 40వేల రూపాయల జరిమానాను శనివారం చెల్లించినట్లు మంథని ఎక్సైజ్ సిఐ రాకేష్ కుమార్ తెలిపారు. మల్హర్ రావు మండలం ఆడ్వాలపల్లి, గాదంపల్లితోపాటు పలు గ్రామాల నుంచి ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి, అడవీ శ్రీరాంపూర్ గ్రామాలకు రాజశేఖర్ నాటు సారాయిని రవాణా చేస్తూ పలుమార్లు పట్టుబడ్డాడని, దీంతో అతనిపై కేసులు నమోదు చేశామని, తదుపరి అతన్ని ముత్తారం తహశీల్దార్ ముందు ఒక సంవత్సరం కాలం పాటు లక్ష రూపాయల పూచికత్తుపై బైండోవర్ చేసినట్లు తెలిపారు. ఈ క్రమంలో బైండోవర్ నిబంధనలను ఉల్లంఘించి మరల నాటు సారాయి రవాణా కేసులో పట్టుబడినందుకు అతనికి రూ.40వేల రూపాయల జరిమానా విధించడంతో చెల్లించాడని తెలిపారు. ఎవరైనా నాటుసారాయి అమ్మిన, రవాణా చేసిన, తయారు చేసిన చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ సాయి కుమార్, సిబ్బంది ఉన్నారు.

# నూతన తహశీల్దార్‌ను సన్మానించిన కాంగ్రెస్ నేతలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



కోరుట్ల మండల నూతన తహశీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన కృష్ణ చైతన్య ను శనివారం కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను సమగ్రంగా అర్థం చేసుకొని సమస్య పరిష్కారానికి న్యాయమైన నిర్ణయాలు తీసుకోవడమే నా ప్రథమ కర్తవ్యమని, వృద్ధులు సామాన్యులు బలహీన వర్గాలకు ప్రభుత్వ సేవలు సులభంగా అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎం.ఏ. నయీమ్, ప్రధానకార్యదర్శి నాజుముద్దీన్, కార్యదర్శి దండవేని వెంకటేష్, సహాయ కార్యదర్శులు చెట్పెల్లి రంజిత్ గుప్తా, ఏంబేరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సాయిరామ ఆలయ నూతన కమిటీ నియామకం

కోరుట్ల, ప్రభాతవార్త :



పట్టణంలోని శ్రీ సాయిరామ దేవాలయ నూతన కమిటీని నియమిస్తూ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ రీనవేషన్ కమిటీ సభ్యులుగా బాలే నర్సయ్య, గడ్డం కిరణ్, నేమూరి భూమయ్య, పెంట అరవింద్, అల్లే సదాశివ్, నిమ్మల శ్రీనివాస్ రాచకొండ దేవరాజం, కోటగిరి నాగభూషణం, చిలివేరి విద్యాసాగర్ లు నియమితులయ్యారు. నూతనంగా నియమితులైన కమిటీ సభ్యులను దేవాలయమునకు ఆహ్వానించి, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కాంతరెడ్డి, జూనియర్ అసిస్టెంట్ రంజిత్, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# కోటి రూపాయల ప్రమాద బీమా చెక్ అందజేత

మైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



జిడికె 7 ఎల్ఇపిలో ప్రమాదవశాత్తు మరణించిన హెడ్ ఓవర్ మెన్ తిట్ల సత్యనారాయణ ఎస్‌బిఐ అకౌంట్ సాలరీ ప్యాకేజ్ బీమాకు సంబంధించిన కోటి రూపాయల చెక్‌ను సింగరేణి ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య, గోదావరిఖని రీజినల్ మేనేజర్ రవీందర్ కుమార్ సింగ్ చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు శనివారం అందజేశారు. ఎస్‌బిఐ అకౌంట్ ఉన్న వారికి బీమాకు సంబంధించిన లావాదేవీలను త్వరితగతిన పూర్తి చేసి అకౌంట్‌దారుల నామినిలకు అందజేయడం జరుగుతుందని రీజినల్ మేనేజర్ రవీందర్ కుమార్ సింగ్ తెలిపారు. అలాగే ఎస్‌బిఐ అకౌంట్ హోల్డర్స్‌కు అందిస్తున్న వివిధ బీమా సదుపాయాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, ఎస్ఓటు జిఎం ఎం.రాముడు, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, డిజిఎం ఐఈ మురళీకృష్ణ, చీఫ్ మేనేజర్ ఎస్‌బిఐ జల్లారం సంజయ్ కుమార్, డిబిఏం జి.విజయ్ భాస్కర్ నాయకులు ఎల్.ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల నైపుణ్యం అనుగుణంగా బోధన చేయాలి

- ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



విద్యార్థుల నైపుణ్యం అనుగుణంగా బోధన చేయాలనిఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల పట్టణంలో ధరూర్ క్యాంప్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగిత్యాల జిల్లా తెలుగు పండిట్ ఉపాధ్యాయుల శనివారం 5 రోజుల వృత్యంతర శిక్షణ ముగింపు కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పాల్గొని ప్రసంగించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల నైపుణ్యం అనుగుణంగా బోధన చేయాలి ...విద్యార్థులకు ఉపాధ్యాయులు ఆదర్శంగా ఉండి ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకొని విధముగా తీర్చిదిద్దాలి.. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ను పెంచాలి..బీద మధ్యతరగతి ప్రజలు చదివే పిల్లలకు ప్రైవేట్ కి దీటుగా ఉపాధ్యాయులు బోధన చేయాలి..ప్రతి ఉపాధ్యాయుడు కాలానికి అనుగుణంగా నూతన సాంకేతికత నేర్చుకొని,విద్య బోధన చేయాలి.గురువులు విద్య తో పాటు సంస్కృతి సాంప్రదాయాలు నేర్పాలి..చెడు అలవాట్ల పట్ల అవగాహన కల్పించాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని,అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించడం,సైన్స్ ల్యాబ్ లు మంజూరు చేయటం జరిగింది అన్నారు.ఉపాధ్యాయుల ప్రోత్సాహం తోనే విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదుగుతారు.రాజకీయాల్లోకి రాకముందే జగిత్యాల నియోజకవర్గం లో ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులకు స్వచంద సంస్థ ద్వారా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో డిఇఒ రాము నాయక్,మాజీ కౌన్సిలర్ శ్రీలత రామ్మోహన్ రావు,కోర్సు డైరెక్టర్ బాసిత్, ఎస్ఓ రాజేష్,, ఎస్ఆర్పి మనోహర్ చారి,ఉపాధ్యాయ సంఘం నాయకులు నరేందర్ రావు,ప్రసాద్ రావ్పుప్పు శివ ప్రసాద్,ఉపాధ్యాయులు కటకం నరేందర్,సూర్య నారాయణ,నంద రాజేందర్,గంగన్న,బాపు,రహీం, సంధ్య రాణి,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# దళిత గిరిజన ఆదివాసి జెఏసి కరపత్రం ఆవిష్కరణ

పెద్దపల్లి, ప్రభాతవార్త:



అంబేద్కర్ అభయ హస్తం సాధన కోసం జూన్ 26న హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేయనున్న రౌండ్ టేబుల్ సమావేశానికి సంబంధించిన కరపత్రాన్ని హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై గల అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత గిరిజన ఆదివాసి జెఏసి ఆధ్వర్యంలో శనివారం ఆవిష్కరించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా జెఏసి నాయకులు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల డిక్లరేషన్ పేరుతో డాక్టర్ అంబేద్కర్ పేరున అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని ప్రవేశ పెట్టి ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు కుటుంబానికి రూ.12 లక్షలు అందిస్తామని చెప్పిన హామీని స్థానిక సంస్థల ఎన్నికల ముందు అమలు చేసే కాంగ్రెస్‌తో దోస్తీ చేస్తామని లేకుంటే కుస్తీ తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బొంకూరి సురేందర్ సన్నీ, ముత్యంపాగ నర్సింగ్ రావు, సన్ని, కండెల వెంకటేష్, భాదన రఘు, పిన్‌పాటి రజని, మారుమళ్ళ మల్లేష్, జవ్వాజి వెంకటేష్ ప్రసాద్, బుల్లెట్ సుజీత్ రావణ్ మేకల, కొంగరి ముఖేష్, దండు వినోద్ కుమార్, విజయ లక్ష్మీ, పిన్‌పాటి మధురిమ, మడిపల్లి మొగిలి, బోసెల్లి సురేష్, తగరం శ్రీనివాస్, జగన్నాథం శేఖర్, మడిపల్లి చరణ్ కుమార్, సిలుముల శ్రీనివాస్, కాంపెల్లి నవీన్, కందుల చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

# ఎంపీ అర్వింద్ ధర్మపురి కృషితో కోరుట్లలో జవహర్ నవోదయ పాఠశాల

కోరుట్ల, ప్రభాతవార్త :



నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు అరవింద్ ధర్మపురి రుచితోనే కోరుట్ల పట్టణ కేంద్రంలో జవహర్ నవోదయ పాఠశాల మంజూరి చేయబడిందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి కృషితో నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో రెండు ప్రతిష్టాత్మకమైన కేంద్రీయ నవోదయ విద్యాలయలు మంజూరు అయ్యాయని అందులో ఒకటి జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో ఏర్పాటు చేయడం అనేది ప్రతిష్టాత్మకమైన నిర్ణయం అన్నారు. జవహర్ నవోదయ పాఠశాల మంజూరు కి కృషిచేసిన అర్వింద్ ధర్మపురికి కోరుట్ల నియోజకవర్గ ప్రజల తరుపుల ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

# రెస్టారెంట్లు బేకరీలు, దాబాలలో ఆకస్మిక తనిఖీలు

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల మున్సిపల్ కమీషనర్ ఎ.మారుతి ప్రసాద్ గారి ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలోని రెస్టారెంట్లు, బేకరీలు, దాబాలలో నిల్వ ఉంచిన పదార్థాలు, నిషేధిత ప్లాస్టిక్ వాడకంపై పుర అధికారులు శనివారం తనిఖీ చేపట్టారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడుతున్న రెస్టారెంట్లు బేకరీలు, టిఫిన్ సెంటర్లు లకి ఆకస్మిక తనిఖీలు చేపట్టి రూ. 10వేల 5 వందల జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు రాజేంద్ర ప్రసాద్, బాలే అశోక్ లు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ జి.మహేష్, మున్సిపల్ సిబ్బంది , హేమంత్, జవాన్ రమేష్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# పట్టుబడిన 10 వాహనాలకు జూన్ 4న వేలం

## పెద్దపల్లి ఎక్సైజ్ శాఖ ఇన్‌స్పెక్టర్ కె.నాగేశ్వర్ రావు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



వివిధ కేసులలో పట్టుబడిన 10 వాహనాలను జూన్ 4న ఉదయం 11 గంటలకు బందారికుంటలోని పెద్దపల్లి ఎక్సైజ్ స్టేషన్ ఆవరణలో వేలం వేస్తున్నట్లు పెద్దపల్లి ఎక్సైజ్ శాఖ ఇన్‌స్పెక్టర్ కె.నాగేశ్వర్ రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలం వేయు వాహనాలలో టివిఎస్ స్టార్ సిటీ, టాటా సుమో, టివిఎస్ ఎక్సెల్, హీరో గ్లామర్, హోండా యాక్టివా, హోండా షైన్ వాహనాలు రోడ్డు వర్త్ కండిషన్లో, హీరో హోండా ప్యాషన్ ప్లస్, హోండా ప్యాషన్ ప్లస్, టీవీఎస్ ఎక్సెల్, టీవీఎస్ సుజుకి మ్యాక్స్ వంటి వాహనాలు స్క్రాప్ కండిషన్‌లో ఉన్నట్లు తెలిపారు. వేలంలో పాల్గొనేందుకు ఆసక్తి గల వారు జూన్ 4న ఉదయం 10 గంటల లోగా ధరావత్ డబ్బులు డిపాజిట్ చేసి రశీదు తీసుకోవాలని, బహిరంగ వేలం జూన్ 4న ఉదయం 11 గంటలకు జరుగుతుందని, మరిన్ని వివరాలకు కార్యాలయ పని వేళలో ఎక్సైజ్ కార్యాలయంలో సంప్రదించాలని పేర్కొన్నారు.

# గ్రామాల్లో భూభారతి సదస్సులు నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





గ్రామాల్లో భూభారతి సదస్సులు నిర్వహించి రైతుల భూముల సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారుభూ భారతి పై జగిత్యాల జిల్లా రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్.శనివారం రోజున జగిత్యాల జిల్లా కలెక్టరేట్ ఐడిఓసి మీటింగ్ హాల్లో నిర్వహిం చిన భూ భారతి సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ ప్రసాద్.భూ భారతి గ్రామ సభల్లో రెవెన్యూ సమస్యలని పరిష్కరించాలని జగిత్యాల. జిల్లా కలెక్టరేట్లో సమావేశ మంది రంలో తహసిల్దార్ లతో జరిగిన సమీక్ష సమావేశంలో వచ్చే నెల జూన్ 3 నుండి 20 వరకి జగిత్యాల అన్ని మండలాల్లో ఊరూరా జరిగే భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో అన్ని రకాల భూ సమస్యలని పరిష్కరించాలని ఆదేశించారు. సమావేశానికి ముందే రెండు రోజులు గ్రామాల్లో ప్రచారం చేసి, దరఖాస్తు ఫారం లను అందు బాటులో ఉంచాలని చెప్పారు. తహసిల్దార్, నాయబ్ తహసీల్దారు రెండు టీమ్‌లుగా ఏర్పడి ఎప్పటికపుడు అన్ని రకాల భూసమస్యలను పరిశీలించి విచారణ చేసి తగు ఉత్తర్వులు జారీ కోసం నిర్దేశిత సమయంలో నివేదికలు సమర్పిం చాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అడిష నల్ కలెక్టరు బీ.ఎస్. లత, జగిత్యాల కోరుట్ల మెట్పల్లి ఆర్డీవో లు, జగిత్యాల జిల్లా. మండలాల తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లు, గిర్దావార్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల నిర్వీర్యానికే సర్దుబాటు ఉత్తర్వులు

**-సర్దుబాటు విరమించుకోవాలని ఎస్టీయు డిమాండ్**

**-జులై 31 వరకు ఉన్న సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయుల సర్దుబాటు చేయాలని డిమాండ్**

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచాలని ఓ వైపు ఆదేశిస్తూ ప్రస్తుతం విద్యార్థుల ఉన్న సంఖ్య ఆధారంగా సర్దుబాటు చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం సరి కాదని స్టేట్ టీచర్ యూనియన్ (ఎస్టియు) జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మచ్చ శంకర్ ,బైరం హరికిరణ్ విమర్శించారు. శనివారం జరిగిన ఒక సమావేశంలో మాట్లాడుతూ అభ్యసనా సామర్ధ్యాలను పెంచాలని అందుకు ఉపాధ్యాయులే బాధ్యత వహించాలని చెప్పిన ప్రభుత్వ అధికారులు సర్దుబాటు పేరిట ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయులను లేకుండా చేయడానికి పూనుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు ఏటేటా తగ్గిపోతుందని, ఈసంవత్సరం నమోదు పెంపుకోసం సమిష్టిగా కృషి చేద్దామని చెప్పిన విద్యాశాఖ అధికారులు ఏకపక్షంగా సర్దుబాటు ఉత్తర్వులు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. పాఠశాలలు ప్రారంభం కాకుండానే, విద్యార్థుల నమోదును పట్టించుకోకుండా జూన్ 13 నాటికే సర్దుబాటు ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించడంలో ఆంతర్యం ఏమిటో అర్ధం కావడం లేదని అన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించాలని, తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులు, సంఘాలు కోరుతున్నా పట్టించుకోకుండా ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయులను సర్దుబాటు పేరిట ఇతర పాఠశాలలకు తరలించాలనే నిర్ణయం ప్రాథమిక విద్యారంగానికి గొడ్డలి పెట్టని, దానిని తక్షణమే విరమించుకోవాలన్నారు .జులై 31 వరకు ఉన్న విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఆగస్టు ఒకటి తరువాత సర్దుబాటు చేయాలని కోరారు. 10 మంది లోపు ఒక ఉపాధ్యాయుడు, 11 నుండి 60 మంది వరకు ఇద్దరే ఉపాధ్యాయులు ఉండాలని ఆదేశించడం ఆశాస్రీయం అన్నారు. అనేక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 60 లోపే ఉంటుందని, ఉన్న ఉపాధ్యాయులను తొలగిస్తే తల్లిదండ్రులకు నమ్మకం ఎలా కలుగుతుందో అధికారులు ఆలోచించాలన్నారు. కనీసం 40 వరకు ఇద్దరు, 41 నుండి 60 వరకు ముగ్గురు, 61 నుండి 90 వరకు నలుగురు ఉండే విధంగా నిబంధనలు సవరించాలని ఎస్టియు డిమాండ్ చేసింది. ప్రాథమిక పాఠశాలలను సహజమరణానికి గురిచేసే ఈ సర్దుబాటు ఉత్తర్వులు ర్ సి నంబర్. 1267/ స్ఇర్డ్1/ 2024 తేదీ 28.05.2025 ను, జిఒ 25 లను సవరణ చేయాలని కోరారు.



# వరంగల్ కు తరలిన ఎమ్మార్పీఎస్ నేతలు

### స్వాగతం తెలిపేందుకు వెళ్లిన జగిత్యాల జిల్లా ఎమ్మార్పీఎస్ నేతలు

జగిత్యాల టౌన్ ప్రభాతవార్త :

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పద్మశ్రీ అవార్డు ఢిల్లీలో రాష్ట్రపతి చేతుల మీదగా అందుకొని శనివారం ఢిల్లీ నుండి వరంగల్ వస్తున్న సందర్భంగా స్వాగతం, అభినందనలు తెలిపేందుకు జగిత్యాల ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా నలుమూలల నుండి ప్రత్యేక వాహనంలో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు దుమల గంగారం,సురుగు శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్, రాష్ట్ర మహిళా నాయకురాలు శనిగారపు కాంత, ఉపాధ్యాక్షులు బోనగిరి కిషన్, జిల్లా నాయకులు నక్క సతీష్, బొల్లె అనిల్, నియోజకవర్గ కో ఇన్చార్జ్ సునీల్, రాయికల్ మండల అధ్యక్షులు దొబ్బల వేణుగోపాల్, బాబురావు నరసయ్య,



పాలెపు బాలరాజు, నాయకులు దుమల రాజ్ కుమార్, పవన్, రూరల్ మండల ప్రధాన కార్యదర్శి నలువాల లక్ష్మణ్, బిరుదుల గంగారం, తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలని విక్రయిస్తే కఠిన చర్యలు

### మండల వ్యవసాయ అధికారిణి జ్యోతి

కొడిమ్యాల, ప్రభాతవార్త:

నకిలీ విత్తనాలు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారిని పి. జ్యోతి తెలిపారు. శనివారం రోజున మండలంలోని నల్లగొండ, తిప్పాయపల్లి, హిమ్మత్రావుపేట, కొడిమ్యాల గ్రామాల్లోని విత్తన ఎరువుల దుకాణాలను వ్యవసాయ అధికారిని జ్యోతి తనిఖీ చేశారు. వానకాలం సమీపిస్తున్నందున విత్తనాల నిల్వ పరిశీలించారు. డీలర్లు తప్పకుండా రికార్డులు పాటించాలని, ఎప్పటికప్పుడు విక్రయించిన విత్తనాలు, నిల్వ ఉన్న విత్తనాలు రికార్డులో నమోదు చేసుకోవాలని అదేవిధంగా విక్రయ రసీదులు భద్రపరుచుకోవాలని తెలిపారు. పత్తి, వరి విత్తనాలను తనిఖీ చేసి శాంపిల్స్ సేకరించి నాణ్యత పరీక్ష నిమిత్తం వాటిని విత్తన పరీక్ష కొరకై హైదరాబాద్ కి పంపిస్తామని తెలిపారు. ఇట్టి పరీక్షల్లో ఏవైనా నకిలీ విత్తనాలని తేలితే విత్తన చట్టం ప్రకారం సంబంధిత డీలర్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## జగిత్యాల వార్త

# రాష్ట్ర అవతరణ వేడుకలకు ఎన్నారై అడ్వయిజరీ కమిటీ

### -ప్రోటోకాల్‌తో అధికారిక ఆహ్వానం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంలో జూన్ 2న అధికారికంగా నిర్వహించే తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు, తెలంగాణ ప్రభుత్వ నియమిత ఎన్నారై అడ్వయిజరీ కమిటీకి చెందిన నలుగురి బృందాన్ని ప్రోటోకాల్ తో ఆహ్వానించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. జగిత్యాల జిల్లాకు చెందిన ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి, సభ్యులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, చెన్నమనేని శ్రీనివాస రావు, గుగ్గిల్ల రవిగౌడ్ లను జగిత్యాల జిల్లాలో జరిగే అధికారిక కార్యక్రమాలతో పాటు, జూన్ 2న జరిగే వేడుకలకు ఆహ్వానించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ కు సూచిస్తూ తెలంగాణ ప్రభుత్వ కార్యదర్శి (జీఏడి పొలిటికల్) ఎం. రఘునందన్ రావు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు... గల్ఫ్ కార్మికుల సంక్షేమం, సమగ్ర ఎన్నారై పాలసీ పై అధ్యయనం చేయడానికి రెండేళ్ల కాలపరిమితితో ఎన్నారై అడ్వయిజరీ కమిటీని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ 10న జి.ఓ. విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ కమిటీలో వైస్ చైర్మన్ తో సహా నలుగురు జగిత్యాల జిల్లా వాసులకు చోటు దక్కడం విశేషం.

# జగిత్యాల మండలాల్లో ముగిసిన ఐకేపీ ధాన్యం కొనుగోళ్లు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:





జగిత్యాల మండలం రూరల్ 18 అర్బన్ మండలంలో 05 ఐకేపీ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు పూర్తి స్థాయిలో ముగించడం జరిగిందని ఎపియం వి.గంగాధర్ అన్నారు రూరల్ లో 2770 రైతుల నుండి 153200.00 క్వింటాళ్లు అర్బన్ మండలం లో 653 రైతుల నుండి 43678.00 క్వింటాళ్ల ధాన్యం సేకరించడం జరిగిందన్నారు జిల్లా కలెక్టర్ అడిషనల్ కలెక్టర్ డి.ఆర్.డి.ఏ. డి.యం. డి. సీ.యస్.ఓ రెండు మండలాల తహసీల్దార్లు నాయబ్ తహసీల్దార్ల సహకారం తో విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని అలాగే మండల గ్రామ స్థాయి ఐకేపీ సిబ్బంది కమిటీ సభ్యులు ఇట్టి కొనుగోలు ప్రక్రియలో పాల్గొని ఇబ్బందులు లేకుండా పూర్తి చేయడం జరిగిందని ధాన్యం కొనుగోలు ప్రక్రియలో సహకరించిన లారీ అసోసియేషన్ మిల్లర్ అసోషియేషన్‌కి రైతులకు పాత్రికేయులకు ధన్య వాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలోఎపియం వి. గంగాధర్ సీ. సీ. లు పి. గంగారం బి. రవీందర్ బి. మరియా జీ. శ్రీనివాస్ పి. విద్యాసాగర్ రూరల్ మండల అధ్యక్షురాలు మారు. సత్తవ్వ, అర్బన్ మండల అధ్యక్షురాలు దేశావేని గంగభవాని తదితరులు ఉన్నారు

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### మండల వైద్యాధికారి అంజిత్ రెడ్డి

మెట్‌పల్లి,ప్రభాతవార్త:





వర్షాకాలంలో సోకె సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి డా.ఎల్లాల అంజిత్ రెడ్డి అన్నారు.పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో వైద్యాధికారి అంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో తహసీల్దార్ శ్రీనివాస్ , ఎంపీడీఓ మహేశ్వర్ రెడ్డి ల సమక్షంలో శనివారం ఆరోగ్యశాఖ, సంబంధిత శాఖల సిబ్బందితో సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా డా.అంజిత్ రెడ్డి మాట్లాడుతూ..జిల్లాలో అధిక వర్షాలు కురుస్తున్న వేళ అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందువల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి,తగు జాగ్రత్తలు తీసుకోవాలని,రక్షి త మంచినీటిని త్రాగాలని,కాచి చల్లార్చిన నీటిని లేదా క్లోరినేషన్ చేసిన నీటిని మాత్రమే త్రాగాలని,వేడిగా ఉండే ఆహార పదార్థాలు తినాలి,తినే పదార్థాలపై ఈగలు వాలకుండా మూతలు పెట్టాలని సూచించారు.అలాగే వ్యక్తి గత పరిశుభ్రత,పరిసరాల పరిశుభ్రతపై అవగాహన పెంచుకోవాలని, పరిసరాలలో నిలువ నీరు ఉండడం వల్ల దోమల వ్యాప్తి పెరిగే అవకాశం ఉన్నందున నిలువ నీరు పరిసరాలలో లేకుండా చూడాలని దోమల వల్ల మలేరియా, ఫైలేరియా,డెంగ్యూ,చికెన్ గున్యా,మెదడు వాపు లాంటి వ్యాధులు ప్రబలుతాయని పేర్కొన్నారు.క్షేత్ర స్థాయి సిబ్బంది ప్రజలకు సీజనల్ వ్యాదులు వాటి నివారణ పై అవగాహన కలిగించాలని,అప్రమత్తంగా ఉండాలని అన్నారు.గ్రామాలలో జ్వరంతో బాధపడుతున్న వారి యొక్క రక్త నమూనాలను సేకరించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపించాలని సూచించారు.తహసీల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. గ్రామస్థాయిలో సంబంధిత శాఖల సమన్వయంతో కాలానుగుణంగా వచ్చే వ్యాధుల నివారణకు కృషి చేయాలని అన్నారు.ఎంపీడీఓ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామస్థాయిలో ఆరోగ్యశాఖ,పంచాయత్ రాజ్,అంగన్వాడి, గ్రామీణ నీటి సరఫరా శాఖలు గ్రామస్థాయిలో సమన్వయంతో సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించడం వల్ల,అప్పుడే వ్యాధులను నివారించడం సులభం అవుతుందని అన్నారు.ఈకార్యక్రమంలో హెల్త్ సబ్ యూనిట్ అధికారి విలాయత్ బేగ్, మండల పరిధిలోని హెల్త్ సూపర్వైజర్లు,ఏఎన్ఎం లు,పంచాయతి కార్యదర్శులు,తదితరులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి వార్త



## ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించండి

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



ప్రైవేట్ పాఠశాల కంటే దీటుగా ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు విద్య బోధలు అందిస్తారని ప్రధానోపాధ్యాయులు తనుగుల రమేష్ అభ్యర్థించారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని డబ్బా గ్రామంలో శనివారం గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులతో సమావేశమై మాట్లాడారు. ఉన్నతమైన చదువులు చదివిన ఉపాధ్యాయులు మన ప్రభుత్వ పాఠశాలలో ఉన్నారని, ప్రైవేట్ పాఠశాలకు దీటుగా విద్య బోధన అందిస్తారని గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులకు సూచించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాల సౌకర్యాలపై ప్రధానోపాధ్యాయులు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకులు దేశెట్టి జీవన్, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ లు జాన శంకర్, తేలు నరేష్, కోటి రాజారెడ్డి, భూసరి మల్లేష్, తేలు రమేష్, గుంటి ప్రవీణ్, జరుపుల శోభన్, రమేష్, రంజిత్, శ్రీనివాస్, రాడె రాజేందర్, దుద్దుల గంగారెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం మండల స్థాయి సమావేశం

మల్లాపూర్ ప్రభాతవార్త:



మల్లాపూర్ మండల కేంద్రంలోని కేమర్ గార్డెన్ లో మల్లాపూర్ మండల గౌడ సంఘం ఏర్పాటుకు ఏర్పాటు శనివారం రోజున సమావేశం నిర్వహించి. రాష్ట్ర సర్వాయి పాపన్న ఉపాధ్యక్షులు గొల్లపల్లి రామ గౌడ్ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ప్రతి గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు హాజరైనట్లు ఏ గ్రామంలో సమస్యలు వచ్చిన అందరం కలిసికట్టుగా ఎదుర్కొని సమస్యలు పరిష్కార దిశగా పరిష్కారం చేయవలసిందిగా కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గొల్లపల్లి రామ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రంగురామ గౌడ్ సలహాదారులు పున్నం రామ గౌడ్, ముధం సత్రాన్న గౌడ్ మల్లాపూర్ సొసైటీ అధ్యక్షులు ముధం శరత్ గౌడ్ పాపన్న కమిటీ మండల అధ్యక్షుడు బండి లింగస్వామి గౌడ్ మాజీ సర్పంచులు రంగురామ గౌడ్ ఆనంద్ గౌడ్, హనుమంత్ గౌడ్, గుండు రాజా గౌడ్, రమేష్ గౌడ్ సుద్దాల కార్తీక్ గౌడ్ పొన్నం రామ గౌడ్, పెరుమల్లా అర్జున్ గొట్టిపర్తి రమేష్, గుర్రం రాజా గౌడ్, శ్రీనివాస్ గౌడ్ రాజేష్ ఆకుల గంగాధర్ నరస గౌడ్ రాజు సందీప్ గొట్టిపర్తి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా యువకుని ఉదారత

ఇబ్రహీంపట్నం,ప్రభాతవార్త :



మండల కేంద్రానికి చెందిన యువకుడు పిట్టల వంశీ తన పుట్టిన రోజు సందర్భంగా ఉదారతను చాటుకున్నాడు. మేడిపల్లి మండలం కలికోట గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం పొన్నం నారాయణ గౌడ్ కూతురు వివాహం నిమిత్తం కల్లకుంట గ్రామంలో అమ్మాయి పెళ్లికి సహాయం కోసం ఎదురుచూస్తున్నారని తెలుసుకొని శనివారం వెళ్లి రూ.10 వేల ఆర్థిక సాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో శేఖర్, రుద్ర,శ్రీనివాస్, గణేష్, రాజ్‌కుమార్, స్వామి, వినోద్, నందు, శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌లో సత్వర న్యాయం

### సీనియర్ సివిల్ జడ్జ్ నాగేశ్వర్ రావు

మెట్ పల్లి టౌన్,ప్రభాతవార్త:



లోక్ అదాలత్ లతోనే సత్వర న్యాయం,సమ న్యాయం జరుగుతుందని సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు అన్నారు. శుక్రవారం మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని కోర్టులో జరిగిన కో ఆర్డినేషన్ సమావేశం లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జూన్ 14 న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం ఉందని, ఇట్టి కార్యక్రమం లో అధిక సంఖ్యలో సివిల్, క్రిమినల్ కేసుల్ని రాజీ ద్వారా పరిష్కారించుకోవడానికి పోలీసులు,న్యాయవాదులు సహకరించాలని కోరారు.ఈసమావేశం లో జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్,బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి,ఉపాధ్యక్షులు తోగిటి రాజ శేఖర్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనంద్ గౌడ,లోక్ అదాలత్ మెంబర్ జేడి సుధాకర్, న్యాయవాదులు కోటగిరి వెంకటస్వామి,పడిగేలా శ్రీనివాస్, గురిజెలా గోపి,మెట్ పల్లి,కోరుట్ల సీఐ లు, ఎస్సైలు పాల్గొన్నారు.

## వికసిత్ కృషి సంకల్ప అభియాన్

### వ్యవసాయం, ఉద్యానపంటలపై అవగాహన

ఓదెల ప్రభాతవార్త:

ఓదెల మండలంలోని ఇందుర్తి పోత్కపల్లి, న్నాసానిపల్లి గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం, రామగిరి ఖిల్లా శాస్త్రవేత్తలు వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా వానాకాలంలో వేసుకోవలసిన వ్యవసాయ అలాగే ఉద్యాన పంటలపై అవగాహన కార్యక్రమంను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమము జూన్ 12వ తారీకు వరకు వివిధ మండలాల్లోని గ్రామాల్లో జరిగే అవగాహన సదస్సులకు రైతు సోదరులు పెద్ద ఎత్తున పాల్గొని రానున్న వానాకాలంలో వేస్తున్న పంటలపై అవగాహన పెంచుకోవాలని శాస్త్రవేత్తలను అడిగి వారి సందేహాలను నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్. బి. భాస్కరరావు మాట్లాడుతూ రైతు సోదరులు ప్రతి సంవత్సరం ఏక పంటగా వరి అదేవిధంగా పత్తి పంటలను సాగు చేస్తున్నారు. ఒకే పంటను సాగు చేయడం వలన చీడపీడల వలన గాని, వాతావరణంలోని మార్పుల వలన గాని, మార్కెట్లో సరైన ధర లభించకపోవడం వలన రైతు పెద్ద మొత్తంలో నష్టపోవాల్సి వస్తుందని తెలిపారు ఉద్యాన అధికారి మహేష్ మాట్లాడుతూ ఉద్యాన పంటల్లో అమలవుతున్న వివిధ రకాల సబ్సిడీలు, ఆయిల్ పంట సాగును గురించి వివరించారు మహిళ సంఘాలకు శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు అలాగే డ్రోన్ పై రైతులకు అవగాహన కల్పించారు వ్యవసాయ విస్తరణ అధికారి సంధ్య , మోనిక ల పరిధిలోని గ్రామాలలో వ్యవసాయ పంటలలో అమలవుతున్న పథకాలను వివరించారు.ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు శ్రీనివాస్ ,భాస్కరరావు, వినోద్ కుమార్ ,కిరణ్ ,ఏఓ భాస్కర్, ఏఈఓ లు సంధ్య మోనిక కిరణ్ గ్రామపంచాయతీ కార్యదర్శులు కుమారస్వామి,శంకర్ , ప్రశాంత్ రైతులు పాల్గొన్నారు.



## వివాహేతర సంబంధం బట్ట బయలు

### బోరుకు కట్టేసి చిత్రహింసలు పెట్టిన వైనం

సుల్తానాబాద్ ప్రభాతవార్త:

అక్రమ సంబంధం బట్టబయలు కావడంతో స్థానికులు మహిళలను యువకుడ్ని బోర్వెల్ కు కట్టేసి చిత్రహింసలు పెట్టిన ఘటన పట్టణంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మున్సిపల్ పరిధిలోని అశోక్ నగర్ కు చెందిన ఓ వివాహితకు ఫేస్ బుక్ లో భూపాలపల్లి జిల్లా దమ్మన్నపేటకు చెందిన యువకునితో పరిచయం ఏర్పడి పరిచయం కాస్త వివాహేతర సంబంధానికి దారితీసింది. గత మూడు రోజుల క్రితం ఆ యువకుడు సుల్తానాబాద్ లోని మహిళ ఇంట్లో ఉంటున్నాడని గమనించిన స్థానికులు శనివారం ఉదయం ఇంట్లోకి వెళ్లి వారిద్దరిని బయటకు తీసుకొచ్చి పక్కనే ఉన్న బోర్వెల్ కు కట్టేసి మరీ చిత్రహింసలు పెట్టి పోలీసులకు అప్పగించారు. ఏదేమైనాప్పటికీ స్థానికులు సదరు వారిని పోలీసులకు అప్పగించాల్సింది పోయి వారిని బోర్వెల్ కు కట్టేసి చిత్రహింసలు పెట్టడం ఎంతవరకు సమంజసం అని పలువురు ప్రశ్నిస్తున్నారు.

# సిరిసిల్ల వార్త



# 3 నుంచి అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు

## జూన్ 3 నుంచి అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు జూన్ 03 వ తేదీ నుంచి 20 వ తేదీ వరకుఉదయం 09.00 గంటల నుంచి సాయంత్రం 05.00 గంటల దాకా నిర్వహప్రజలు సద్వినియోగం చేసుకోవాలికలెక్టర్ సందీప్ కుమార్ ఝాఆర్డీవోలు, తహసీల్దార్లు, డీటీలు, ఆర్ఐలతో సమీక్ష సమావేశం

*సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త*

వచ్చేనెల జూన్ 3వ తేదీ నుంచి 20వ తేదీ వరకు జిల్లాలోని అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. వచ్చేనెల మూడో తేదీ నుంచి నిర్వహించనున్న రెవెన్యూ సదస్సులపై జిల్లాలోని ఆర్డీవోలు, అన్ని మండలాల తహసీల్దార్లు, డీటీలు, ఆర్ఐలతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ సదస్సుల నిర్వహణ, అప్లికేషన్లు తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ.. భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలోని అన్ని గ్రామాల్లో వచ్చే నెలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రతి మండలంలో నిర్వహించే సదస్సులపై రెండు రోజుల ముందుగా ఆయా గ్రామాలకు సమాచారం ఇవ్వాలని, అప్లికేషన్ తో పాటు ఇవ్వాల్సిన పత్రాలపై సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రతి గ్రామంలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు



సదస్సులు నిర్వహించాలని తెలిపారు. సదస్సులు నిర్వహించే చోట హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని, అప్లికేషన్ ఫారాలు ఇతర కావాల్సిన సామగ్రిని అందుబాటులో ముందస్తుగా సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. అప్లికేషన్ పూర్తిగా పక్కా సమాచారంతో నింపాలని తెలిపారు. ఆ వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ భూముల పరిరక్షి ంచాలని స్పష్టం చేశారు. భూములకు సంబంధించి వచ్చే అప్లికేషన్ వివరాలు ఒక రిజిస్టర్ ఏర్పాటు చేసి దానిలో నమోదు చేయాలని పేర్కొన్నారు. అప్లికేషన్ లు ప్రతి అంశం చక్కగా రాయాలని అప్లికేషన్ స్వీకరించిన తర్వాత దరఖాస్తుదారులకు రిసీవ్డ్ కాఫీ అందజేయాలని, వారి కోసం ప్రత్యేకంగా సిబ్బంది నియమించి రాయించాలని సూచించారు. అందరూ సమన్వయంతో పనిచేసే సదస్సులను విజయవంతం చేయాలని సూచించారు. ప్రతి మండలంలో రెండు టీములు ఏర్పాటు చేయాలని ఒక టీముకు తహసిల్దార్, మరొక టీంకు డిప్యూటీ తాసిల్దార్ నేతృత్వం వహించాలని సూచించారు. ఆయా గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు సదస్సులకు వచ్చే ముందు తమ భూమికి సంబంధించిన పత్రాలను వెంట తీసుకెళ్లాలని కలెక్టర్ చూపించారు. కార్యక్రమంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్ తదితరులు పాల్గొన్నారు.

## నీడ నిచ్చే చెట్లు కాలిపోతే మాకేంటి

*వీర్నపల్లి ప్రభాత వార్త:*



వీర్నపల్లి మండల ఫారెస్ట్ ఆఫీస్ లకు వంద గజాల దూరంలో సుమారు 100 సంవత్సరాల ఇప్ప చెట్టుకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టగా కాలిపోతున్న పట్టించు కోకుండా చోద్యం చూస్తున్న ఫారెస్ట్ అధికారులు, సిబ్బంది రెండు రోజులుగా చెట్టు కాలిపోతున్న పట్టించుకొని ఫారెస్ట్ అధికారులు అడవిని ఎలా కాపాడుతారని ఇదేనా అడవుల సంరక్షణ,అడవుల రక్షణ అని ప్రజలు అంటున్నారు

## కేంద్ర సహాయ మంత్రిని కలిసిన నాయకులు

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*



కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి ఎంపీ బండి సంజయ్ కుమార్ ను బిజెపి నాయకులు శనివారం కలిశారు. కరీంనగర్ లోని క్యాంపు కార్యాలయంలో కలిసి పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలతో ఉండాలని దేవుణ్ణి కోరుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ నాయకులు బత్తిని స్వామి, గుంటీ మహేష్,చిమ్మనగొట్టు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## గంభీరావుపేటలో రాములోరి వాహనసేవ

*గంభీరావుపేట, ప్రభాతవార్త*



:గంభీరావుపేట మండల కేంద్రంలో శ్రీ సీతారామచంద్రస్వామి వాహన సేవ శనివారం ఘనంగా జరిగింది. యాసంగి కోతల సమయంలో అకాల వర్షాలు కురియకుండా ప్రతి ఏడాది మాదిరిగా రామాలయంలో ముడుపు వేశారు. ఆలయంలోని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి వేసిన మూడుపును విప్పారు. అనంతరం స్వామివారిని వాహన సేవ పై పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. పెద్ద ఎత్తున రైతులు భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారి వాహన సేవలో పాల్గొని దర్శించుకున్నారు.

## బ్యాంకు ఉద్యోగికి ఘన సన్మానం

*కొడిమ్యాల, ప్రభాతవార్త:*



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంకు లో అసిస్టెంట్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న రాజు బదిలీపై వెళ్తున్న సందర్భంగా యూనియన్ బ్యాంక్ మేనేజర్ సంజీవ్ కుమార్, సిబ్బంది ఆధ్వర్యంలో శనివారం రోజున ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి కొడిమ్యాల మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంకులో అసిస్టెంట్ మేనేజర్ గా తన అమూల్యమైన సేవలను నిర్వహిస్తూ బ్యాంకు ఖాతాదారుల మన్ననలు పొందాడని ప్రతి సమస్య, ప్రతి విషయంలో సహనం పాటిస్తూ తన విధులను నిష్పక్షపాతంగా నిర్వహించారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమానికి హాజరైన మల్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి మాట్లాడుతూ కొడిమ్యాల మండల కేంద్రంలో అసిస్టెంట్ మేనేజర్ రాజు తన విధిలో భాగంగా చేసిన సేవలు అమోఘమని మునుముందు కూడా బదిలీపై వెళ్లే ప్రాంతాలలో వినియోగదారులకు తమ సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలువేరి నారాయణ గౌడ్, యూనియన్ బ్యాంక్ అప్రైజర్ ముమ్మడి స్వామి, బ్యాంకు సిబ్బంది, బ్యాంకు వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

## రామన్న పల్లెలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం.

*.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..*



తంగళ్ళపల్లి మండలం రామన్న పల్లె గ్రామంలో ఇందిరమ్మ లబ్ధిదారులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు మందాటి తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో పండుగ వాతావరణం లో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పెద్దలకు పాలాభిషేకం మండల కాంగ్రెస్ శ్రేణులు, ఇందిరమ్మ లబ్ధిదారులు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ మాట్లాడుతూ పేదింటి కలను సాకారం చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ప్రజలకు అండగా ఉండి ప్రజా పాలన అందిస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోనీ కాంగ్రెస్ ప్రభుత్వానిది అంటూ పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ఆరు గ్యారంటిలను అమలు చేస్తున్నామని తెలిపారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు ప్రవీణ్ జె టోనీ లకు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చైర్మన్ వెలుముల స్వరూప, కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీ లింగాల భూపతి, జిల్లా కాంగ్రెస్ సెక్రటరీ సత్తు శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ మునిగేలా రాజు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎగుర్ల ప్రశాంత్, మహిళ అధ్యక్షురాలు హరిత రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు జూపల్లి రాజేశ్వర్ రావ్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు..

## ఎమ్మెల్యే కవ్వంపల్లికి మంత్రి పదవి కేటాయించాలి

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*



మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ కు మంత్రి వర్గములో స్థానం కల్పించాలని జిల్లా అధికార ప్రతినిధి వెంకట్ ఒక ప్రకటనలో శనివారం కోరారు. కరీంనగర్ జిల్లా నుండి మాదిగ సామాజిక వర్గమైన కవ్వంపెల్లి ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు నియోజక వర్గములో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సూచించారు. కష్టకాలములో కూడా పార్టీని ముందుకు నడిపించిన ఎమ్మెల్యే కు ప్రజల మద్దతు ఎప్పుడు ఉంటుందని తెలిపారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న ఎమ్మెల్యే ఎల్లప్పుడూ ప్రజల పక్ష పాతిగానే ఉంటారని కొనియాడారు. త్వరలో జరిగే మంత్రి వర్గ విస్తరణలో స్థానం కల్పించాలని వెంకట్ ప్రభుత్వాన్ని కోరారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*

రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని టాస్క్ ఫోర్స్ అధికారులు పేర్కొన్నారు. ఇల్లంతకుంట మండల కేంద్రముతో పాటు పొత్తూరు గ్రామములో ఉన్న విత్తన విక్రయ దుకాణాలను శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. దుకాణాలలో ఉన్న విత్తనాలను పరిశీలించారు. నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని యజమానులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బోయినిపెల్లి, ఇల్లంతకుంట మండలాల వ్యవసాయ అధికారులు ప్రణీత, సురేష్ రెడ్డి, ఏ ఎస్ ఐ ఫసియొద్దీన్, కానిస్టేబుల్ మహేష్ పాల్గొన్నారు.



# అత్యుత్తమ సేవలతోనే ప్రజల్లో గుర్తింపు

## సమాచార పౌరసంబంధాల శాఖ ఎడి లక్ష్మణ్ కుమార్

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

ప్రభుత్వ అధికారులు,ఉద్యోగులు అత్యుత్తమ సేవలు అందించినప్పుడే ప్రజల్లో మంచి గుర్తింపు లభిస్తుందని కరీంనగర్ సమాచార, పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జి.లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు.అందుకు గత 36 సంవత్సరాలుగా పలుచోట్ల పనిచేసి అటు అధికారులు ఇటు ప్రజల్లో మంచి పేరు సంపాదించుకొని పదవి విరమణ పొందిన రాజకుమార్ నిదర్శనమని తెలిపారు. కరీంనగర్ సమాచార, పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న దామ రాజ్ కుమార్ ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం అసిస్టెంట్ డైరెక్టర్ ఆధ్వర్యంలో శనివారం కరీంనగర్ లోని సప్తగిరి కాలనీలో ఓ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది.ముఖ్య అతిథిగా హాజరైన అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ సమాచార శాఖలో పని చేయడం ఒక గొప్ప అదృష్టమని, ఈ శాఖలో పని చేయడం వల్ల అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తే భాగ్యం కలుగుతుందన్నారు. జూనియర్ అసిస్టెంట్ రాజ్ కుమార్ కరీంనగర్ కార్యాలయంలో వృత్తి నిబద్ధతతో అంకితభావంతో విధులు నిర్వర్తించారన్నారు. సౌమ్యుడిగా, వివాద రహితుడిగా తన పని తాను చేసుకుంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారని, ఇలా నిబద్ధతతో విధులు నిర్వర్తించేవారు చాలా అరుదుగా ఉంటారని పేర్కొన్నారు. ఇన్ని రోజులు ఉద్యోగం పట్ల అంకితభావంతో పనిచేసిన రాజకుమార్ ఇకపై కుటుంబ సభ్యులతో మెదులుతూ ప్రశాంతమైన జీవనం సాగించాలని సూచించారు. రాజకుమార్ తో ఉన్న అనుబంధము, ఆత్మీయతను పలువురు అధికారులు, ఉద్యోగులు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జేఆర్ఈ ఉషారాణి, రిటైర్డ్ సీఐ సత్యనారాయణ, డిప్యూటీ ఇంజనీర్ నర్సింగ్ రావు, సమాచార శాఖ రిటైర్డ్ అధికారులు పూర్ణచందర్, కనకయ్య, భూమయ్య శంకరయ్య,చంద్రయ్య, కరీంనగర్ కార్యాలయ సిబ్బంది శ్రీధర్,శివాని పీ చిట్టమ్మ,ఆయేషా,జగన్ బండారి భూమేష్ ,శ్రీనివాస్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## అల్ఫోర్స్ లో ముగిసిన ప్రభుత్వ ఉపాధ్యాయుల మూడవ దశ వృత్యంతర శిక్షణ

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:

ఉపాధ్యాయులు సమాజాభివృద్ధికి మూలమని, వారు పోషించే పాత్ర చాలా విశిష్టమైనదని కరీంనగర్ జిల్లా విద్యాధికారి శ్రీరాం మొండయ్య అన్నారు.అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత, వ్యవస్థాపకులు, వీఎన్ఆర్ ఫౌండేషన్ డా. వి.నరేందర్ రెడ్డి,కోర్స్ సమన్వయకర్త అశోక్ రెడ్డి,జిల్లా సైన్స్ అధికారి జయపాల్ రెడ్డి, ఇతర అధికారులతో కలిసి శనివారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో గత ఐదు రోజులుగా నిర్వహింపబడుతున్న ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు వృత్యంతర శిక్షణ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు సమాజంలో వెలవడుతున్న మార్పులకు అనుగుణంగా ఉపాధ్యాయులు సైతం అన్ని విషయాలను నేర్చుకోవడమే కాకుండా వాటిని విశ్లేషణాత్మకంగా సమగ్రంగా అమలుపరిచి విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికై కృషి చేయాలని చెప్పారు.ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారు ఉపాధ్యాయుల అభివృద్ధికై అనేక నిధులను కేటాయిస్తున్నారనీ తెలిపారు.జిల్లా యంత్రాంగం ద్వారా ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఎటువంటి లోటు లేకుండా గత మూడు దఫాలలో ఉపాధ్యాయులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారు అన్ని రకాలుగా తోడ్పాటు అందించడంతో పాటు కరీంనగర్ జిల్లా పరిపాలన అధికారి పమెల సత్పతి ప్రోత్సాహంతో, నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలను చాలా జయప్రదంగా నిర్వహించుకోవడం హర్షించదగ్గ విషయమని చెప్పారు.ఐదు రోజుల శిక్షణలో భాగంగా అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు.మూడో దశల్లో విజయవంతంగా అన్ని వసతులు కల్పించి ఎటువంటి లోటు లేకుండా కార్యక్రమాన్ని జయప్రదం చేసినందుకు విద్యా సంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డిని,జిల్లా విద్యాశాఖ అధికారి ఘనంగా సన్మానించారు..




# అంగన్వాడి కేంద్రాలను ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనాలకు మార్చాలి

## మౌలిక సదుపాయాలు పూర్తి చేయాలి

## అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

కరీంనగర్ సుడా కార్యాలయంలో మహిళా శిశు సంక్షేమ శాఖ, వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులతో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ శనివారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ అద్దె భవనాల్లో ఉంటున్న అంగన్వాడీ కేంద్రాలను ప్రభుత్వ భవనాల్లోకి మార్చాల్సిందిగా ఇదివరకే ఆదేశించామని, 63 కేంద్రాలను మార్చారని తెలిపారు. అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న అన్ని అంగన్వాడి కేంద్రాలను జూన్ నెల 10వ తేదీలోగా ఖాళీగా, అందుబాటులో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు లేదా ప్రభుత్వ భవనాల్లోకి తప్పనిసరిగా మార్చాలని అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) ప్రఫుల్ దేశాయ్ సంబంధిత మహిళా శిశు సంక్షేమ అధికారులను ఆదేశించారు. ఈ ఆదేశాలు విషయంలో ఆలసత్వం వహిస్తే సంబంధిత అధికారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు.పాఠశాలల్లోకి అంగన్వాడీలను మార్చిన తర్వాత అక్కడ ఏవైనా వసతులు అవసరమైతే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అవసరమైన సదుపాయాలు కల్పిస్తామని, మరమ్మతులు చేయిస్తామని తెలిపారు.పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, వెటర్నరీ సెంటర్లు సహా ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో ఇదివరకే మంజూరైన మౌలిక సదుపాయాల కల్పన పనులను వెంటనే పూర్తి చేయాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పంచాయతీరాజ్ రెహ్మాన్,సిడిపిఓలు పాల్గొన్నారు.



## సీసీఐ సిబ్బందికి శిక్షణ

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

జిల్లాలోని వివిధ ప్రభుత్వ ప్రైవేటు చైల్డ్ కేర్ ఇనిస్టిట్యూషన్ లలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం శిక్షణ ఇచ్చారు. శిక్షణలో భాగంగా పిల్లల సంరక్షణ విధానం, జాగ్రత్తలపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్ లో ఉండే పిల్లలకు కల్పించాల్సిన కనీస వసతులను గురించి వివరించారు. రికార్డుల నిర్వహణపై శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్పర్సన్ ధనలక్ష్మి ్ర, డిసిపిఓ పర్వీన్, పిఓ ఎన్ఐసి శాంత, సీసీఐల ఇన్చార్జీలు పాల్గొన్నారు.

## కార్మికుల కష్టార్జితమే.. ఆర్టిసీ ఎదుగదలకు పునాది..

## వెంకట్ రెడ్డి, సమ్మయ్యల సేవలు.. స్ఫూర్తి దాయకం.. డిఎం రవీంద్రనాథ్

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

ప్రభుత్వ రంగ సంస్థలలో ఆర్టీసీ సంస్థ నిత్యం అన్ని వర్గాల ప్రజల మన్నలను పొందుతుందని, ఈ సంస్థలో పనిచేస్తున్న అన్ని స్థాయిలలో కార్మికుల కష్టార్జితమే ఆర్టిసి సంస్థ ఎదుగుదలకు పునాదిగా నిలుస్తున్నదని హుజురాబాద్ ఆర్టిసి డిపో మేనేజర్ రవీంద్రనాథ్ అన్నారు. శనివారం హుజురాబాద్ డిపోలో 36 సంవత్సరాల పాటు ఆర్టీసీ డ్రైవర్గా గత రెండు సంవత్సరాలుగా కంట్రోలర్గా పనిచేస్తున్న మ్యాడద వెంకట్రెడ్డి, డిపోలో మెకానిక్ పనిచేస్తున్న మారపెల్లి సమ్మయ్యలు ఆర్టీసీ సంస్థకు చేసిన సేవలు తోటి కార్మికులకు స్ఫూర్తిదాయకమని, డిపో మేనేజర్ రవీంద్రనాథ్ పదవి విరమణ సందర్భంగా వారిని, వారి కుటుంబాలను ఘనంగా పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించారు. 36 సంవత్సరాల ఉద్యోగంలో ఏ ఒక్కనాడు రోడ్డున వస్తున్న ఎవరికి చిన్న ఆక్సిడెంట్ లేకుండా తన బస్సులో ఉన్నవారిని రోడ్డుకు ఎదురుగా వచ్చే వారిని అందరి ప్రాణాలను కాపాడుతూ, విధులు నిర్వర్తించి, అనేక మార్లు జిల్లా స్థాయిలో ఉత్తమ ఆర్టీసీ డ్రైవర్గా అవార్డు అందుకున్న వెంకట్రెడ్డి సేవలు మరవలేనివన్నారు. ఆర్టీసీ సంస్థలో పనిచేసిన వెంకట్ రెడ్డి, సమ్మయ్యలు తమ వృత్తి నిబద్దదతను సామాజిక బాధ్యతగా గుర్తించి, నిత్యం సమయపాలన పాటించి, వారు



నిర్వర్తించిన ఉద్యోగ ధర్మం తాను వచ్చిన ఈ 10 మాసాల కాలంలో తాను గుర్తించానని డిఎం రవీంద్రనాథ్ ఇద్దరు ఆర్టీసీ కార్మికులను అభినందించారు. అనంతరం వెంకట్ రెడ్డి నిర్మల దంపతులను, సమ్మయ్య సరోజ దంపతులను ఆర్టీసీలో పనిచేస్తున్న పలు శాఖల కార్మికులు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి హజరైన హుజురాబాద్ డిపో కార్మిక సంఘం మాజీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ పొలంపెల్లి శ్రీనివాస్రెడ్డి హజరై మాట్లాడుతూ ఆర్టీసీలో కార్మికుల శ్రమ దోపిడి అధికంగా ఉంటుందని, వారి కష్టించి పనిచేసే శ్రమకు తగ్గ ఫలితం ఏనాడు లబించదని, అనేక ప్రభుత్వ రంగ శాఖలు, ప్రభుత్వ శాఖలు, కార్పోరేషన్లను పరిశిలిస్తే ఆర్టీసీలో వర్క్ ఫుల్, రాబడి అంతంత మాత్రంగా జీతభత్యాలు ఉంటాయని వాటితో ఆ కుటుంబాలను ఆర్టీసీ కార్మికులు పోషించుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఆర్టీసీ డిపో కార్మికులు కుడిక్యాల అశోక్, పంజాల శ్రీనివాస్, మాజీ నాయకులు

పంజాల వెంకన్నగౌడ్, మహిళ పొదుపు సంఘాల అధికార ప్రతినిధి యం విజయారెడ్డి, మార్త రవీందర్, యం ప్రభాకర్, కనకయ్య, మ్యాడద సత్యనారయణ రెడ్డి, మ్యాడద జైహింద్రెడ్డి, మ్యాడద విద్యాసాగర్ రెడ్డి, కాల్వ రాంరెడ్డి, లక్ష్మారెడ్డిలతో పాటు వందలాది మంది పదవి విరమణ పొందిన కార్మికులను ఘనంగా సన్మానించారు.

# 6 గ్యారంటీలపై చర్చను దారి మళ్లించేందుకు కొత్త ఎత్తుగడ

**బీఆర్ఎస్ అవినీతి,కుటుంబ పార్టీ**

**బిజెపికి అవకాశమిచ్చేందుకు ప్రజలు సిద్ధమయ్యారు**


**కాంగ్రెస్,బీఆర్ఎస్ ఎన్ని కుట్రలు చేసినా బీజేపీని అడ్డుకోలేవు**

**14 పంటలకు ఎమ్మెస్పీ పెంపు హర్షణీయం**

**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్**

*కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:*

కల్వకుంట్ల ఆర్ట్స్ పతాకంపై కాంగ్రెస్ పార్టీ దర్శకత్వంలో కల్వకుంట్ల కవిత ప్రధాన పాత్రధారిగా 'చార్ పత్తా' సినిమాను నడిపిస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. ప్రజలకు ఎలాంటి మేలు కలిగించని డ్రామాలతో సాధించేదేమీలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని, దీనిపై ప్రజలు తీవ్రమైన ఆగ్రహంతో ఉండటంతో వాళ్ల దృష్టిని మళ్లించేందుకు ఇట్లాంటి ఎత్తుగడ వేస్తోందని విమర్శించారు. శనివారం కరీంనగర్ లోని మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో, చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని మధురానగర్,బోయినిపల్లి మండలం వెంకట్రావుపల్లెలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా చొప్పదండి మాజీ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, కరీంనగర్ మాజీ మేయర్ సునీల్ రావు తదితరులతో కలిసి బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. గతంలో కరీంనగర్ లోని అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ప్రశాంతనగర్ లోని వడ్డెర బస్తీలో 13 గుడిసెలు పూర్తిగా, మరో 12 గుడిసెలు పాక్షి కంగా దగ్ధమైన విషయం తెలిసిందే అన్నారు.ఆ సమయంలో కేంద్ర మంత్రితోపాటు నాటి మేయర్ సునీల్ రావు బాధితులను పరామర్శించి తాత్కాలిక షెల్టర్ ఏర్పాటు చేశామన్నారు. అట్లాగే ఇండ్లు నిర్మించుకోవడానికి ఆర్థిక సాయం అందించామని తెలిపారు. వారి బతుకు దెరువుకు అవసరమైన 13 డ్రిల్లింగ్ మిషన్లను ఎంపీ లాడ్స్ నుండి కొనుగోలు చేసి బాధితులకు పంపిణీ చేశామన్నారు. గంగాధర మండలంలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద రూ.2.63 కోట్ల వ్యయంతో 23 గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు. అందులో భాగంగా రూ.30 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్లు, అంతర్గత డ్రైనేజీ పనులను స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు.అట్లాగే రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం వెంకట్రావుపల్లెలో ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం కింద 2 కోట్ల 33 లక్షల కోట్ల నిధులతో చేపట్టిన హైలెవెల్ బ్రిడ్జి పనులకు స్థానిక ఎమ్మెల్యేతో కలిసి శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. చొప్పదండి అసెంబ్లీ నియోజకవర్గంలో 2.64 కోట్ల జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో 23 గ్రామ పంచాయతీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ, ఇతర అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు.ప్రజల ఇబ్బందులను గుర్తుంచుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అభివృద్ధి పనులు చేస్తున్నామని వివరించారు.రాబోయే రోజుల్లో ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు.అందులో భాగంగానే రూ.30 లక్షలతో అంతర్గత రోడ్లు, డ్రైనేజీ ని ప్రారంభించుకున్నట్లు తెలిపారు.రాబోయే రోజుల్లో సీఆర్ఐఎఫ్ నిధులతో ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు.పంటలకు మద్దతు ధర పెంచుతూ కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయంపట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి తెలంగాణ రైతాంగం పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నామని తెలిపారు.బీజేపీ అధికారంలోకి వస్తే రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని 2014లో బీజేపీ ఇచ్చిన హామీని మోదీ నెరవేరుస్తున్నారనీ తెలిపారు. అందులో భాగంగానే ఈ ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్కు సంబంధించి 14 రకాల పంటలకు కనీస మద్దతు ధరను (ఎంఎస్పీ) పెంచుతూ నిర్ణయం తీసుకుందన్నారు. పెంచిన ధరల ప్రకారం, వడ్లకు కనీస మద్దతు ధర క్వింటాల్కు 69 రూపాయలు పెంచారన్నారు.పెంచిన ధరతో కలిపి సాధారణ వడ్లకు ఎంఎస్ పి 2,369 రూపాయలు, ఏఫ్ఏక్యూ గ్రేడ్ రకం వరి ధాన్యం ధర క్వింటాల్కు 2,389 రూపాయలైందన్నారు. యూపీఏ హయాంలో వడ్లకు కనీస మద్దతు ధర రూ.1310 ఉంటే...మోదీ హయాంలో రూ.2389లకు పెరిగిందన్నారు.అంటే గతంలో ఇచ్చిన హామీ మేరకు ఎంఎస్ పి 81 శాతం పెంచారనీ తెలిపారు.వాటితోపాటు పత్తి 589 రూపాయలు,నువ్వులు రూ. 579 రూపాయలు, మొక్కజొన్న 2,400 రూపాయలదాకా కనీస మద్దతు ధర పెంచిమన్నారు. నూనెగింజల విషయానికొస్తే పల్లీలకు 480 కు, సన్ ఫ్లవర్ కు 441, సోయాబీన్ కు 436 ల చొప్పున కనీస మద్దతు ధర,పప్పుధాన్యాల విషయానికొస్తే కందులకు 450, పెసరపప్పుకు 86లు, మినుములకు 400 రూపాయలు అదనంగా ఎమ్మెస్పీ పెంచినమని తెలిపారు.మోదీ ప్రభుత్వం వచ్చాక వడ్లకు 81 శాతం, జొన్నలకు 147 శాతం, సజ్జలకు 122 శాతం రాగులకు 226 శాతం, మొక్కజొన్నకు 83 శాతం, పెసర్లకు 95 శాతం, పల్లీలకు 82 శాతం కనీస మద్దతు ధర పెరిగిందన్నారు.వాటితోపాటు యూరియా ధర మార్కెట్లో విపరీతంగా పెరిగినప్పటికీ ఆ భారమంతా కేంద్రమే భరిస్తూ రైతులకు సబ్సిడీపై అందిస్తూ రైతులకు ఒక్కో ఎకరానికి 18 నుండి 20 వేల రూపాయలదాకా పెట్టుబడి భారాన్ని తగ్గించిందన్నారు.పండించిన వడ్లను పూర్తిగా కేంద్రమే కొనుగోలు చేస్తోందన్నారు.గత పదేళ్లలో వడ్ల కొనుగోలు కోసమే దాదాపు 2 లక్షల 29 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిందన్నారు.రాబోయే రోజుల్లో రైతులను ఆదుకునేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ విషయంలో కేంద్రం చేయాల్సిందంతా చేస్తున్నా, తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ గాలికి వదిలేసిందన్నారు. యాసంగి వడ్లకు సంబంధించి రైతులు ఎన్ని బాధలు పడ్డరో కళ్లారా చూసినం, వానలతో పండించిన పంట కొనుగోలు కేంద్రాల్లో తడిసిపోతుంటే కనీసం టార్పాలిన్లు కూడా ఇయ్యకుండా రైతులను వేధించిర్రు అని ఆరోపించారు.. రైతుల విషయంలో కేసీఆర్ మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందన్నారు.అన్నీ గాలికి వదిలేసి 18 నెలలుగా బైపాస్ పాలిటిక్స్ చేస్తున్నారన్నారు. 6 గ్యారంటీలపై చర్చ జరుగుతుంటే ఏదో ఒక అంశాన్ని తెరపైకి తీసుకొస్తున్నరనీ విమర్శించారు.బీఆర్ఎస్ సర్కార్ అవినీతి విషయంలో కేసీఆర్ కుటుంబాన్ని జైలుకు పంపిస్తామన్నారు. కాళేశ్వరం, డ్రగ్స్, ఫోన్ ట్యాపింగ్, ఫాంహౌజ్, ఫార్ములా ఈ రేసు కేసుల విషయంలో కేసీఆర్, కేటీఆర్ లను అరెస్ట్ చేస్తామని చెప్పి మాట తప్పారని తెలిపారు.కాంగ్రెస్ పై ప్రజలకు నమ్మకం పూర్తిగా పోయిందన్నారు.ఢిల్లీకి పోయి మూటలు అప్పగించడం తప్ప కాంగ్రెసోళ్లతో ఏదీ చేతగాదని తేలిపోయిందన్నారు.వేములవాడ రాజన్న ఆలయ పరిధిలో 18 గోవులు చనిపోవడంపై అధికారులు వ్యవహరిస్తున్న తీరు సరిగా లేదన్నారు. గోవులను కూడా రక్షి ంచకపోతే ఎట్లా? సరైన సౌకర్యాలు కల్పించి వాటిని కాపాడాల్సిన బాధ్యత వాళ్లపై లేదా? అట్లాగే గోవుల సంఖ్యకు తగినట్లుగా తగిన సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకునేలా ఆలయ ఈవోతో మాట్లాడతా అని అన్నారు. అట్లాగే రాజన్న ఆలయంలో భక్తుల సంఖ్య పెరుగుతోందన్నారు.ఆదాయం కూడా పెరుగుతున్నందున భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలే తప్ప భక్తులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు.రాఫెల్ యుద్ధ విమానాలను వినియోగించింది భారత సైన్యం, వాటిని విమర్శించడమంటే భారత సైన్యంపై కాంగ్రెస్ కు నమ్మకం లేనట్లుగా భావించాల్సి ఉంటుందన్నారు. ఆర్మీ చీఫ్ పై విశ్వాసం లేదా? మాట్లాడితే ఇందిరాగాంధీ గురించి మాట్లాడతారు. ఇందిరా హయాంలో యుద్ధం జరిగితే పాక్ ఆక్రమిత కాశ్మీర్ ను ఎందుకు స్వాధీనం చేసుకోలేకపోయింది? పాకిస్తాన్ ఉగ్రవాదులను ఎందుకు విడిచిపెట్టారు? కాశ్మీర్ లో రెండు జాతీయ జెండాలు, రెండు రాజ్యాంగాలకు అనుమతి ఇచ్చిందెవరు కాంగ్రెస్సే కదా? అని ప్రశ్నించారు. పుల్వామా దాడిలో భారత సైనికులను చంపితే పాకిస్తాన్ భూభాగంలోకి చొరబడి ఉగ్రవాదులను మట్టుబెట్టిన చరిత్ర భారత సైన్యానికి ఉందన్నారు.ఈటల రాజేందర్, హరీష్ రావు భేటీ అయ్యారనే విషయం నాకు తెలియదన్నారు.ఇదంతా కాంగ్రెస్ ఆడుతున్న డ్రామా. కవిత విషయంలోనూ ఇదే డ్రామా నడుస్తోంది. గతంలో బీఆర్ఎస్ పాలనలో చాలా మంది ఎమ్మెల్యేలు బీజేపీతో టచ్ లోకి వచ్చినప్పుడల్లా కేసీఆర్ ఆ పార్టీ ఎమ్మెల్యేలతో సమావేశమై బీజేపీతో పొత్తు పెట్టుకుంటామని, నాకు కేంద్ర మంత్రి పదవి ఇస్తారని మాయ మాటలు చెప్పి వాళ్లను బీజేపీలోకి వెళ్లకుండా చేశారన్నారు.ఈసారి బీజేపీకి ఇద్దాం అవకాశం"అని ప్రజలు నిర్ణయానికి వచ్చారు. ఈ విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి బీజేపీని అధికారంలోకి రాకుండా అడ్డుకోవాలని చూస్తున్నాయన్నారు.వాళ్లెన్ని కుట్రలు చేసినా బీజేపీని అధికారంలోకి రాకుండా ఈసారి అడ్డుకోలేరన్నారు..






కరీంనగర్ వార్త

# సీజనల్ వ్యాధుల నివారణకు పకడ్బందీ చర్యలు

**పారిశుద్ధం,తాగునీటి సరఫరాపై దృష్టి పెట్టాలి**

**కలెక్టర్ పమేలా సత్పతి**

*కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:*

వానాకాలం ప్రారంభమైన నేపథ్యంలో సీజనల్ వ్యాధుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు.సీజనల్ వ్యాధుల నియంత్రణ చర్యలపై కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో శనివారం వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో పారిశుధ్యం పై తగిన దృష్టి పెట్టాలని, నాలాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించాలని ఆదేశించారు. దోమల నియంత్రణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా తాగునీటి సరఫరా పై దృష్టి పెట్టాలని, నీటి నమూనాలను ఎప్పటికప్పుడు పరీక్షి ంచి క్లోరినేషన్ వంటి చర్యలు తీసుకోవాలని అన్నారు. తాగునీటి కలుషితం కారణంగానే ఎక్కువ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పరిశుభ్రమైన తాగునీరు సరఫరా చేయాలని అన్నారు. గత సంవత్సరం ఎక్కువ వ్యాధులు ప్రబలిన గ్రామాలు, వార్డులను గుర్తించి ఈ సీజన్లో జాగ్రత్త తీసుకోవాలన్నారు. ఎక్కడైనా డెంగీ కేసులు నమోదు అయితే ఆ ప్రాంతంలోని ప్రజలను అప్రమత్తం చేయాలని, అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. వ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై శుక్రవారం సభ ద్వారా, స్వయం సహాయక సంఘాల సభ్యుల ద్వారా ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. "వనమహోత్సవం" విజయవంతం చేయాలి: జిల్లాలో అనువైన అన్ని ప్రదేశాల్లో మొక్కలు నాటి మన మహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. వన మహోత్సవం నిర్వహణపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వన మహోత్సవంలో భాగంగా జూన్ మొదటి వారం నుండి జిల్లాలో మొక్కల పెంపకానికి అనువైన స్థలాలను గుర్తించాలన్నారు. పాఠశాలలు, కళాశాలలు ప్రభుత్వ స్థలాలు, కార్యాలయాలు, ఇతర అనువైన చోట్లలో విస్తృతంగా మొక్కలు నాటాలని అన్నారు. ఎంపీడీవోలు, తహసిల్దార్లు, అన్ని శాఖల అధికారులు నిర్దిష్ట లక్ష్యం ప్రకారం మొక్కలు నాటడం లో భాగస్వాములు కావాలన్నారు. మునగ, జామ, బొప్పాయి, నిమ్మ వంటి మొక్కల తో పాటు కానుగ మొక్కలు, వివిధ రకాల పండ్ల మొక్కలు నాటాలని సూచించారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షి ంచేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులు పంట వ్యర్థాలను కాల్చివేస్తున్న సమయంలో ఏపుగా పెరిగిన చెట్లు కూడా ఆహుతి అవుతున్నాయని, దీని నివారణకు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. అవసరమైన మొక్కలను సరఫరాకు సిద్ధం చేయాలని అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర అవతరణ వేడుకలకు ఏర్పాట్లు: జూన్ 2న నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. పోలీసు, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో వేడుకలకు తగిన ఏర్పాట్లు చేయాలని అన్నారు. ప్రోటోకాల్ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ కార్యక్రమాలను వివరించే వివిధ శాఖల శకటాలు, స్టాల్స్ ప్రదర్శన చేయాలని ఆదేశించారు. వేడుకలకు వచ్చిన ప్రజలకు తాగునీటి సరఫరా చేయడంతో పాటు వైద్య బృందం అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీఓ మహేశ్వర్,డీఎఫ్ఓ బాలామణి,అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# జూన్10న దేశవ్యాప్తంగా బంద్ పాటించాలని..

## భారత కమ్యూనిస్టు (మావోయిస్టు) పార్టీ కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ పిలుపు..

*జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*

భారత విప్లవోద్యమ నాయకుడు భారత కమ్యూనిస్టు (మావోయిస్టు) పార్టీ ప్రధాన కార్యదర్శి, పొలిట్ బ్యూరో సభ్యుడు నంబాల కేశవరావు అలియాస్ బస్వరాజుతో పాటు పిఎల్జిఏకు చెందిన మరో 27మంది మావోయిస్టులను కేంద్ర ప్రభుత్వం, చత్తీస్ఘడ్ ప్రభుత్వాలు మే 21న హత్యచేయడాన్ని ఖండిస్తు మావోయిస్టు కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ శనివారం పత్రికలకు సుదీర్ఘమైన లేఖ విడుదల చేసారు. జూన్ 11నుండి ఆగష్టు 3వరకు దేశ వ్యాప్తంగా కామ్రేడ్ బస్వరాజు అమరులైన 27మంది నక్సల్స్ అమరవీరుల స్మారక సభలు జరపండి అంటూ అభయ్ తన లేఖలో పిలుపునిచ్చారు. మే 21న భారత విప్లవోద్యమ చరిత్రలో చీకటి రోజని, ఆ రోజున బ్రాహ్మణీయ హిందూత్వ ఫాసిస్టులు రక్తపిపాసులు, నరహంతకులు, ప్రధాని నరేంద్ర మోడి, దేశ హోంమంత్రి అమిత్షాలను అనుసరించి, భారత సైన్యం పారామిలటరీ కమాండో బలగాలు, చత్తీస్ఘడ్ రాష్ట్ర పోలీస్ బలగాలు నారయాణ్పూర్ జిల్లా మాడ్ ప్రాంతంలో సంయుక్తంగా చేపట్టిన అపరేషన్లో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బస్వరాజుతో సహా పార్టీకి చెందిన పిఎల్జిఏ సభ్యులను హత్యచేసారని కేంద్ర కమిటీ నాయకుడు అభయ్ తన లేఖలో పేర్కొన్నారు. ఈ హత్యకాండ సాగించిన భద్రత బలగాల పట్ల తనకు ఎంతో గౌరవం ఉందని, మోది చారిత్రాత్మక విజయమని, అమిత్షాలు ప్రకటించారు. ఈ ప్రకటనల ద్వారా వారు తమ రక్తపిపాస నరహంతక స్వభావాన్ని మరోమారు నిరూపించుకున్నారని లేఖలో పేర్కొన్నారు. ఆపరేషన్ కగార్లో జరుగుతున్న ఈహత్యకాండలకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా జూన్ 10న బంద్ పాటించాలని, దేశ ప్రజానికానికి పిలుపునిస్తున్నట్లు అభయ్ లేఖలో పేర్కొన్నారు. మార్చి చివరి వారంలో జస్టిస్ చంద్రకుమార్ నాయకత్వంలో హైద్రాబాద్లో శాంతి చర్చల కమిటీ ఏర్పడి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని ప్రకటన విడుదల చేసిందని అభయ్ లేఖలో పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శాంతి చర్చలకు సానుకూల పరిస్థితి కల్పిస్తే మావోయిస్టు పార్టీ అందుకు సిద్ధమేనని పత్రిక ప్రకటన ద్వారా పార్టీ వైఖరిని ప్రకటించామని, ఆ తర్వాత రెండు సార్లు కేంద్ర కమిటీ మీడియా ప్రతినిధి కామ్రేడ్ అభయ్, దండకారణ్య స్పెషల్ జోన్లోని ఉత్తర్-పశ్చిమ్ సబ్ జోన్ల మీడియా ప్రతినిధి రూపేష్ రెండు సార్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కగార్ యుద్దాన్ని ఆపివేసి, శాంతి చర్చలకు సానుకూల పరిస్థితి కల్పించాలని కోరడం జరిగిందని మావోయిస్టు నేత అభయ్ తన లేఖలో వివరించారు. మావోయిస్టు పార్టీ విజ్ఞప్తులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పక్కన పెట్టి ఏప్రిల్ 1 నుండి ఇప్పటి వరకు దేశ వ్యాప్తంగా 85మంది మావోయిస్టులను హత్యచేసాయని, ఏప్రిల్ 21న జార్ఖండ్ రాష్ట్రంలోని బోకారో జిల్లాలోని మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు వివేక్ (ప్రయాగ్ మాంజీ)ని హత్యచేసారని, 24 ఏప్రిల్ నుండి మే 8మధ్య కర్రెగుట్టల్లో 31మందిని హత్య చేసారని, గత సంవత్సరం జనవరి నుండి ఇప్పటి వరకు దాదాపు 540 మంది విప్లవకారులను జల్, జంగల్, జమీన్ కోసం పోరాడుతున్న సాధారణ ప్రజలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హత్యచేసాయని మావోయిస్టు కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ తన సుదీర్ఘలేఖలో వివరించారు. మావోయిస్టు రహిత భారత్ ఏర్పాటు కోసం మార్చి 31, 2026 వరకు ఈ హత్యకాండను కొనసాగిస్తామని దేశ ప్రధాని, హోం మంత్రి పదే పదే ప్రకటిస్తున్నారని వారు లేఖలో పేర్కొన్నారు. గత రెండు నెలలుగా మేము ప్రభుత్వ సాయుధ బలగాలపై దాడుల చేయకుండా సంయమనం పాటించామని, ఈ స్థితిలో శాంతి చర్చలకు సిద్దంగా లేని బిజెపి పాలిత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ఫాసిస్టు వైఖరికి వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా బలమైన, విశాలమైన ప్రజా ఉద్యమాన్ని నిర్మించాల్సిందిగా యావత్తు దేశ ప్రజానికానికి మావోయిస్టు పార్టీ పిలుపునిస్తుందని అభయ్ తన లేఖలో పిలుపునిచ్చారు. ప్రభుత్వం పొట్టన పెట్టుకున్న విప్లవకారుడు తన 51 సం॥రాల కామ్రేడ్ బస్వరాజు భారత విప్లవోద్యమానికి గొప్ప సేవలు అందించారని అభయ్ తన లేఖలో నంబాల కేశవరావు చరిత్రను సుదీర్ఘంగా వివరించారు. 1972లో అనాటి మావోయిస్టు ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ చారుమజుందార్ను పొట్టన పెట్టుకున్న దోపిడి పాలకవర్గాలు దేశంలో విప్లవోద్యమం సమసిపోయిందని సంతోషపడ్డారు. అనతి కాలంలోనే 1978లో ఆంధ్రప్రదేశ్, బీహర్ రాష్ట్రాలలో తిరిగి విప్లవోద్యమం పెలుబుకిందని, ఇతర రాష్ట్రాలలో పార్టీ విస్తరించిందని, అదే విధంగా 1999లో డిసెంబర్ నెలలో కామ్రేడ్ శ్యాం, మహేష్, మురళిలను హత్య చేసి విప్లవోద్యమ వెన్నువిరిచామని దోపిడి ప్రభుత్వాలు సంబరపడ్డాయి. సంవత్సర కాలంలోనే 2000 సంవత్సరంలో ప్రజా విముక్తి గెరిల్లా సైన్యం ఏర్పడి పాలక ప్రభుత్వాల గుండెల్లో సింహ స్వప్నం అయిందని అభయ్ తన లేఖలో పేర్కొన్నారు. భారతదేశంలో సామ్రాజ్యవాదుల దళారి నిరుంకుశ భూస్వాముల దోపిడి పీడనలు ఉన్నంత వరకు పీడిత వర్గాలు, పీడిత సాంఘీక సముదాయాలు, పీడిత జాతులు వాటికి వ్యతిరేకంగా పోరాటాలు చేస్తాయని, ఈ పోరాటాల ప్రజా యుద్ద క్రమంలోనే సామాన్య ప్రజల నుండే అసామాన్య నాయకులు రూపొందుతారని, ఒక వీరుడు మరణిస్తే.. వేల వేల వీరులు పుడుతారని, అభయ్ పేర్కొన్నారు. జూన్ నెల 11నుండి అగష్టు 3వరకు దేశ వ్యాప్తంగా నంబాల కేశవరావు, భారత విప్లవోద్యమానికి చేసిన సేవలు ఎత్తిపడుతూ, కగార్ యుద్దాన్ని ప్రతిఘటించేలా ప్రజలను సిద్దం చేస్తూ, అమరుల స్మారక సభలను జరపాల్సిందిగా యావత్తు ప్రజానికానికి, విద్యార్థి యువజనులకు, మేధావులకు, కార్మికులకు, కర్శకులకు, మధ్య తరగతి జాతీయ పెట్టుబడిదారులకు, మహిళలకు, ఆదివాసీలకు, మత మైనార్టీలకు పీడిత జాతులకు మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ తన లేఖలో పిలుపునిచ్చారు.


భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)
కేంద్ర కమిటీ





# స్వర్ణామృత ప్రాశనకు విశేష స్పందన..

## 260 మంది చిన్నారులకు పంపిణీ.. జితేందర్ గుప్తా

*జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:;;*

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం పుశ్యమి నక్షత్రం రోజైన .జమ్మికుంట వికాస తరంగిణి ఆధ్వర్యంలో ఆరు నెలల చిన్నారుల నుండి 16 సంవత్సరాలలోపు ఉన్న పిల్లలకు స్వర్ణామృత పాశన కార్యక్రమాని ఉదయం 7గంటలకు ఆలయ కమిటీ చైర్మన్ ముక్క జితేందర్ గుప్తా, ప్రధాన అర్చకులు డింగరి హరికృష్ణమాచార్యుల చేతుల మీదుగా ప్రారంభించారు. శ్రీ తిదండి శ్రీమన్నారయణ రామానుజ చిన్నజియర్ స్వామి ఆశీస్సులతో జమ్మికుంట పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల నుండి తమ పిల్లలను వెంటబెట్టుకుని సుమారు 260మందికిపైగా, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో తరలిరావడంతో, చేపట్టిన కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ జితేందర్ గుప్తా మాట్లాడుతూ ఈ ఔషదం సేకరించిన చిన్నారులకు రోగ నిరోదక శక్తిని, జీర్ణక్రియను, మేదస్సును, జ్ఞాపక శక్తితో పాటు సక్రమంగా మాటలు మాట్లడని పిల్లలకు సరిగా మాటలు వచ్చే విధంగా ఈ అమృత ఔషదం మేలు చేస్తుందని గుప్తా వివరించారు. ఈ కార్యక్రమానికి పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారులు బచ్చు వీరలింగం, ముక్క శివకుమార్లు హజరై మాట్లాడుతూ వికాస తరంగిణి శాఖ ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సామాజిక కార్యక్రమాలను పేద, మధ్యతరగతి కుటుంబాలకు చేయుతనిచ్చే విధంగా ఉండాలని, సామాజిక కార్యక్రమాలకు తమ వంతుగా అన్ని విధాల సహకారంతో అందిస్తామని, ఇది ఒక మంచి అభినందనీయ కార్యక్రమమని, ప్రతి నెల ఈ కార్యక్రమాన్ని కొనసాగించాలని వీరలింగం, శివకుమార్లు సూచించారు. ఈ కార్యక్రమంలో వికాస తరంగిణీ జిల్లా అధ్యక్షులు గౌతమ్ రావు, పుల్లూరి ప్రభాకర్ రావు, ముష్కె వీరరాజు, రెడ్డి శంకర్ రెడ్డి, డాక్టర్ సురేష్ బాబు, అంతం రాజిరెడ్డి, పుల్లూరి శ్రీనివాస్రెడ్డి, వెంకన్న, రవీందర్లతో పాటు వందలాది మంది చిన్నారులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త



# వాకింగ్ ట్రాక్ పనులు ప్రారంభించిన ఒడితల ప్రణవ్..

## అభివృద్ధికి కట్టుబడి ఉన్న.. అభివృద్ధిని అడ్డుకున్నది.. ఎమ్మెల్యే కౌశిక్..

*జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అదికారంలోకి వచ్చిన తర్వాత పట్టణాలతో పాటు పల్లెల సమగ్ర అభివృద్ధికి ఆర్థిక ఇబ్బందులు ఉన్న అదిగమిస్తూ, అంచెలవారిగా ఎప్పటికప్పుడు అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నదని, ఎన్నో ఏళ్లుగా పరిష్కరం కానీ పనులకు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మోక్షం లభించిందని అందులో భాగంగానే హుజూరాబాద్ పట్టణంలోని హైస్కూల్ మైదానంలోని వాకర్స్ ట్రాక్ గేట్ పనులకు 10లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించి శనివారం ఉదయం కొబ్బరికాయ కొట్టి భూమిపూజ చేసి, వాకర్స్ సమక్షంలో ప్రణవ్ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం కాంగ్రెస్ నేత ప్రణవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు అత్యవసరమైన అభివృద్ధి పనులకు ఎక్కడ వెనుకడుగు వెయడంలేదన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని, మరోసారి ఋజువైందని, ప్రణవ్ గుర్తు చేసారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మన జిల్లాకు సంబంధించిన మంత్రుల సహకారంతో మరిన్ని నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తామని నాడు ఇచ్చిన మాట కట్టుబడి ఈరోజు పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. ఆనాడు ఓట్ల రాజకీయం కోసం దళితులను వాడుకున్న బిఆర్ఎస్ నేత, ప్రస్తుత ఎమ్మెల్యే పాడి కౌశిక్రెడ్డి ఓట్ల రాజకీయం చేసి, దళిత బంధు నిధులను అడ్డుకున్నది కౌశిక్రెడ్డి కాదా..? అని కాంగ్రెస్ నేత ప్రణవ్ సూటిగా ప్రశ్నించారు. దళితబంధు విషయంలో మొసలికన్నీరు కారుస్తున్న కౌశిక్రెడ్డి దళితద్రోహి ప్రణవ్ ఆగ్రహం వ్యక్తం చేసారు. గతంలో చెప్పినట్టుగా సంపినోడే సంతాపం తెలిపినట్టు.. దళితబంధు నిధులను అడ్డుకున్న కౌశిక్రెడ్డి ఓట్ల కోసం దళితుల అభ్యున్నతికి ఏరోజు పాటుపడలేదని ఆయన అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో కౌశిక్రెడ్డి విషయంలో సబ్బండ వర్గాల ప్రజలు ఒక నిర్ణయానికి వచ్చారని, ఆ ఎమ్మెల్యే సోషల్ మీడియాలో రీల్స్ చేసుకునే ఎమ్మెల్యే తప్ప.. ప్రజల కష్టాలను తీర్చే ఎమ్మెల్యే కాదని, దళితుల పట్ల నిజమైన ప్రేమ నాడు.. నేడు కాంగ్రెస్ పార్టీకే ఉందని, దళితబంధు పథకం విషయంలో లబ్దిదారులు ఆందోళన చెందవల్సిన అవసరం లేదని, నిధుల ప్రక్రియ ప్రారంభమైందని, ఎలాంటి కమీషన్లకు తావులేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి నిజాయితిగా పథకం అందజేస్తామని ప్రణవ్ దళితులకు హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్కార్డులు, ఇందరిమ్మ ఇండ్లు లాంటి ప్రభుత్వ పథకాలు మాకు రక్షణగా ఉంటాయని ప్రణవ్ అన్నారు. చిల్లర ఆరోపణలు చేసే ముందు నియోజకవర్గంలో ఒక్క ఇల్లు అయిన బిఆర్ఎస్ నేతలు ఇచ్చారా..? అని ఆత్మ విమర్శన చేసుకోవాలని ప్రణవ్ తీవ్రంగా దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ కె సమ్మయ్య, ఏఈ సాంబరాజు, హనుమాన్ దేవాలయం అధ్యక్షులు కొలిపాక శంకర్, వాకింగ్ అసోసియేషన్ అధ్యక్షులతో పాటు మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్లూరి విజయ్కుమార్, గూడురి స్వామిరెడ్డి, కేతిరి లక్ష్మారెడ్డి, సొల్లు బాబు, పుష్పలత, తిరుపతి, కిరణ్, దశరథం, ఖలీద్, శ్రీనివాస్, జమదగ్ని, సురేష్, రమేష్గౌడ్, హరిప్రసాద్లతో పాటు వందలాది మంది పాల్గొన్నారు.



# దోపిడి పీడన ఉన్నంత వరకు ఎర్రజెండాల రెపరెపలు ఉంటాయి

**-నక్సలిజాన్ని వామపక్షాన్ని అంతం చేయడం ఎవరికి సాధ్యం కాదు**

**-సిపిఐ జాతీయ నాయకులు చాడ వెంకటరెడ్డి**

సుల్తానాబాద్ ప్రభాతవార్త:

దోపిడీ పీడన ఉన్నంతవరకు ఎర్రజెండా రెపరెపలు ఉంటాయని సిపిఐ జాతీయ నాయకుడు కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సుల్తానాబాద్ మండల నాలుగవ మహాసభ మండలంలోని కనుకుల ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. సభకు చాడ వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. అమరవీరులకు సంతాపం ప్రకటిస్తూ రెండు నిమిషాలు మోనం పాటించారు. అనంతరం చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ దేశంలో దోపిడీ పీడన వ్యవస్థ ఉన్నంతకాలం నక్సలి జాన్ని వామపక్షాన్ని అంతం చేయడం నిర్మూలించడం ఎవరికి సాధ్యపడదని నరేంద్ర మోడీ అనుసరిస్తున్న నరహంతక ఫాసిస్ట్ రాక్షస విధానాన్ని తీవ్రంగా ఖండించారు. నక్సలిజాన్ని వామపక్షాన్ని అంతం చేయడానికి ముందు. వారు ఏ ఆశయ సాధన కోసం ఏ సమసమాజ సాధన కోసం దశాబ్దాల కాలం నుంచి పోరాటం చేస్తున్నారో ముందు ఆ సమస్యలు నిర్మూలించండనీ నరేంద్ర మోడీ ప్రభుత్వానికి హితవు చెప్పారు. కార్మికులు



కర్షకులు పీడత తాడిత ప్రజానీకానికి కమ్యూనిస్టు పార్టీ అండగా పోరాటాలు చేస్తుందని 100 సంవత్సరాలు దాటి అమరులు అందించిన ఆశయ సాధన కొరకై పోరాటాలు చేస్తూనే ఉంటుందని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆర్ గ్యారంటీలను అమలు చేయకపోతే ఇబ్బందులు ప్రభుత్వానికి ఎదురు కాక తప్పదని ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో అనవసరపు అడ్డగోలు కొరీలు పెట్టి దాటవేయడం మంచిది కాదని ప్రభుత్వానికి సూచించారు. ఈ మహాసభలో కడారి సునీల్, కలవేన శంకర్, తాండ్ర సదానందం, పూసల రమేష్ మినుగు సధాకర్, వెంకటేష్, రాజమల్లు, పెరిక కనకయ్య, జెట్టి సంపత్, బొజ్జ రవి తదితరులు పాల్గొన్నారు

# సులబ్ కార్మికుల శ్రమను దోచుకుంటున్న సింగరేణి

**-సులబ్ కార్మికులకు చట్టబద్ధమైన హక్కులు, సౌకర్యాలు కల్పించాలి**

**-సింగరేణి ఆర్జీ I జీఎం కార్యాలయం ముందు ధర్నా**

గోదావరిఖని, ప్రభాతవార్త:




సింగరేణిలో పనిచేస్తున్న సులబ్ కార్మికుల శ్రమను యాజమాన్యం దోచుకుంటుందని సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.వెంకన్న అన్నారు. సింగరేణిలో పనిచేసే సులబ్ కార్మికులకు ఈఎస్ఐ, ఈపిఎఫ్, బోనస్ సౌకర్యం కల్పించాలని సింగరేణి సులబ్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టియు) ఆధ్వర్యంలో గోదావరిఖని ఆర్జీ 1 జీఎం కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.వెంకన్న మాట్లాడుతూ సింగరేణిలో సుమారు 200 మంది సులబ్ కార్మికులు ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఏజెన్సీ ఆధ్వర్యంలో విధులు నిర్వహిస్తున్నారని, వీరికి చట్టబద్ధమైన హక్కులు, సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఈ సులబ్ కాంప్లెక్స్ లను సింగరేణి యాజమాన్యం నిర్వహిస్తుందని ఒక్కొక్క సులబ్ కాంప్లెక్స్‌కు నెలకు సుమారుగా 25 వేల రూపాయలు సులబ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఏజెన్సీకి సింగరేణి యాజమాన్యం చెల్లిస్తుందని, ప్రతి కాంప్లెక్స్‌కు ఒక కాంట్రాక్టు కార్మికుడు 30 రోజులపాటు పనిచేస్తున్నారని, ఈ కార్మికులకు ఎలాంటి భద్రత లేదని, ఈ కార్మికుల ఎడల సింగరేణి యాజమాన్యం చులకనగా చూస్తుందని, కార్మికులను శ్రమ దోపిడీకి గురవుతున్నారని అన్నారు. ప్రస్తుతం సింగరేణిలో పనిచేస్తున్న వివిధ విభాగాల కాంట్రాక్టు కార్మికులకు అమలు చేస్తున్నట్టు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు ద్వారా సులబ్ కాంప్లెక్స్‌లో పనిచేసే కాంట్రాక్టు కార్మికులకు కూడా ఎక్స్ గ్రేషియా సౌకర్యం కల్పించాలని, పెండిరగ్‌లో ఉన్న ఏరియర్స్‌ని తక్షణమే చెల్లించాలని, ఈఎస్ఐ, పిఎఫ్ అమలు చేయాలని, ఇతర కాంట్రాక్టు కార్మికులకు చెల్లించినట్లుగా 8.23శాతం బోనస్ అమలు చేయాలని, పని భద్రత కల్పించాలని, చాలా సులబ్ కాంప్లెక్స్ లు అసౌకర్యంగా ఉన్నాయని వెంటనే వాటిని రిపేర్ చేయించాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షులు ఐ.కృష్ణ, ఈ.నరేష్, బి.అశోక్, ఐ.రాజేశం, చింతల శేఖర్, ఎడ్ల రవికుమార్, సింగరేణి సులబ్ వర్కర్స్ యూనియన్ నాయకులు బానయ్య ,నవీన్, సంపత్, సునీల్, లక్ష్మి ,మల్లేశ్వరి, రాయమల్లు, దుర్గ, దామోదర్, చంటి, సమ్మయ్య, దీనమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వాలీబాల్ క్రీడాకారులకు టీషర్ట్స్ పంపిణీ

జూలపల్లి, ప్రభాతవార్త:

జూలపల్లి బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జరుగుతున్న వాలీబాల్ వేసవి క్రీడా శిక్షణ శిబిరంలో పాల్గొంటున్న క్రీడాకారులకు జూలపల్లి కానిస్టేబుల్ ఎం. స్వామి తన తండ్రి కీ"శే ఎం.రాజయ్య జ్ఞాప కార్థంగా (50) టీషర్ట్స్ పంపిణీ చేయడం జరిగింది. స్వామి జూలపల్లి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తు క్రీడల పట్ల ఆసక్తి చూపుతూ,యువత ఎటువంటి చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా ఉండాలని క్రీడాకారులను ప్రోత్సహించి వారు ఉన్నత స్థాయికి ఎదిగి వారి కుటుంబ సభ్యులకు,జూలపల్లి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని మార్గదర్శకం చేశాడు. క్రీడాకారులకు టీ షర్ట్స్ స్పాన్సర్డ్ చేసిన కానిస్టేబుల్ ఎం.స్వామి కి జూలపల్లి సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కోచ్ కూసి రాకేష్,సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు ఆవుల రాజు,సుల్తాన్, సాగర్,చేపురి మహేష్,గీసా కేతన్, కానిస్టేబుల్ మల్లెతుల శేఖర్ పాల్గొన్నారు.



# ఉద్యోగికి ఉద్యోగ విరమణ అనివార్యం

గోదావరిఖని, ప్రభాతవార్త:

ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ అనివార్యమని సింగరేణి ఆర్జీ 1 జీఎం డి.లలిత్ కుమార్ అన్నారు. సింగరేణి ఆర్జీ 1 జీఎం కార్యాలయంలోని ఇంటర్నల్ ఆడిట్ డిపార్ట్ మెంట్‌లో డిప్యూటి సూపరిండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న గంటా మధు శనివారం ఉద్యోగ విరమణ పొందారు. సింగరేణి ఆర్జీ 1 జీఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా, ముఖ్య అతిథిగా ఆర్జీ 1 జీఎం డి.లలిత్ కుమార్ హాజరై పూలమాలలు వేసి, శాలువాలు కప్పి సన్మానించి, జ్ఞాపిక అందజేసి, వారి సేవలను కొనియాడారు. గంటా మధు క్రమశిక్షణతో, స్నేహపూర్వకంగా మెదిలి అందరి మన్ననలను పొందారని, పదవి విరమణ అనేది అనివార్యమని శేష జీవితం సుఖ శాంతులతో, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ డివి.రావు, డిజిఎం ఆడిట్ మోహన్ రావు, సిఎంఓఎఐ ప్రతినిధి శ్రావణ్ కుమార్, ఎఐటియుసి ప్రతినిధి ఇజ్జగిరి రాజు, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, సీనియర్ పిఓ హనుమంత రావు, ధనలక్ష్మి భాయి, వీరారెడ్డి తదితరులున్నారు.






# ఉద్యోగ విరమణ సన్మానం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 2 జీఎం కార్యాలయంలోని సెక్యూరిటీ విభాగంలో ఫిమేల్ జనరల్ మజ్దూర్‌గా విధులు నిర్వహించిన ఇ.రాధమ్మ శనివారం ఉద్యోగ విరమణ పొందారు. జీఎం కార్యాలయంలో ఆమెకు వీడ్కోలు కార్యక్రమాన్ని చేపట్టారు. ముఖ్య అతిథిగా జీఎం బి.వెంకటయ్య హాజరై ఉద్యోగ విరమణ పొందిన ఇ.రాధమ్మని శాలువాలతో ఘనంగా సన్మానించి, జ్ఞాపిక అందజేశారు. సింగరేణిలో సెక్యూరిటి విభాగంలో పని చేసి అందరి మన్ననలను పొంది సంస్థకు సేవలు అందించి పదవి విరమణ రాధమ్మను అభినందిస్తూ శేష జీవితం అష్టఐశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, ఎస్ఓటు జీఎం ఎం.రాముడు, ఏరియా ఇంజనీర్ నరసింహారావ్, డిజీఎం పర్సనల్, అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, డిజీఎం ఐఈ మురళీకృష్ణ, డిజీఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, సీనియర్ ఎస్టేట్స్ సునీత, పర్చేస్ ఎస్ఈ పండరీనాథ్, ఏరియా సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, ఇఇ సివిల్ రాజు, ఐటి ప్రోగ్రామర్ అశ్వనీ తదితరులున్నారు.

# వుషు పోటీల్లో సిల్వర్ మెడల్ సాధించిన విద్యార్థిని

గోదావరిఖని, ప్రభాతవార్త:



మే 26 నుంచి 31 వరకు తమిళనాడులోని కెఎస్ఆర్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్‌లో జరిగిన 25వ జాతీయ స్థాయి వుషు పోటీల్లో తెలంగాణ తరుపున గోదావరిఖని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో థౌలు (కటాస్) ఫ్లెక్సీబుల్ వెపన్ అండర్ 12 విభాగంలో కోడం వైష్ణవి మంచి సత్తా చాటి సిల్వర్ మెడల్ సాధించింది. మంచి ప్రతిభ కనబరిచి మెడల్ సాధించిన వైష్ణవిని తెలంగాణ వుషు జనరల్ సెక్రటరీ ఉమర్, జాయింట్ సెక్రటరీ సతీష్, జిల్లా జనరల్ సెక్రటరీ కుమార్, కోచ్ విష్ణు వర్ధన్ ఈ సందర్భంగా అభినందించారు.

# యోగాపై ముందస్తుగా విస్తృత అవగాహన

జూలపల్లి, ప్రభాతవార్త:

అంతర్జాతీయ యోగా దినోత్సవం (జూన్ 21), పురస్కరించుకుని యోగా పై ముందస్తుగా నిర్వహిస్తున్న విస్తృత అవగాహన కార్యక్రమాలలో భాగంగా శనివారం జూలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కోపం నియంత్రణ, నిద్రలేమి,డిప్రెషన్‌ని అధిగమించడానికి ప్రాణాయామ, యోగ నిద్ర ఆసనాలు వైద్య సిబ్బంది,ప్రజలచేత చేపించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి సంపత్ రెడ్డి,యూనాని,వైద్యాధికారి అబ్దుల్ రఫే, సిహెచ్ఓ, యోగా ట్రైనర్ సుజాత,వైద్య సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.



## ప్రమాద భరితంగా రోడ్డు... ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

### మరమ్మత్తులు చేయించాలని వినతి

చొప్పదండి ప్రభాతవార్త:

మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామం నుండి కాట్నపల్లి వెళ్లే రోడ్డు ప్రమాద భరితంగా మారడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు రుక్మాపూర్ నుండి కాట్నపల్లికివెళ్లే రహదారి లో మోడల్ స్కూల్ కస్తూరిబా పాఠశాల ఉండడంతో నిత్యం ప్రయాణికులు ఈ దారి గుండా ప్రయాణిస్తూ ఉంటారు అంతేకాకుండా రుక్మాపూర్ గ్రామానికి చెందిన రైతుల వ్యవసాయ భూములు కూడా ఈ సమీపంలో ఉన్నాయి రైతులు ఉదయం లేచింది మొదలుకొని రాత్రి వరకు నిత్యం దారి గుండా వెళ్తూ ఉంటారు రుక్మపూర్ నుండి కాట్నపల్లి సాంబయ్య పల్లిగుమ్లాపూర్ రుద్రారం తదితర గ్రామాలకు ప్రజలు రైతులు ఇతరులు వెళ్తుంటారు రోడ్డంతా గుంతల మయం ఉండడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతూ అసహనాన్ని వెలిబుచ్చుతున్నారు తక్షణమే అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు మోడల్ పాఠశాలలో 600 పైగా విద్యార్థులు కస్తూరిబా పాఠశాలలో 400 పైగా విద్యార్థులు విద్యను



అభ్యసిస్తున్నారు వీరి తల్లిదండ్రులు నిత్యం ఏదో పనిపై ఈ రహదారి గుండా వస్తూ ఉంటారు ద్విచక్ర వాహనాలు ఈ రోడ్డు గుండా వస్తే చెడిపోతున్నాయని వాహనదారులు వాపోతున్నారు స్థానిక నాయకులు అధికారులు తక్షణమే స్పందించి రుక్మాపూర్ నుండి కాటంపల్లి వరకు రోడ్డు మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.

# కొండగట్టు అంజన్న దర్శించుకున్న పలువురు ప్రముఖులు

మల్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో శనివారం రోజు శ్రీ స్వామివారి దర్శనానికి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు ,అంతేకాకుండా, పలువురు ప్రముఖులు శ్రీ స్వామి వారి సన్నిధిలో మొక్కులు చెల్లించుకుని అంజన్నను దర్శించు కున్నారు. ఈ సందర్భంగా,ప్రముఖ సంఘ సేవకులు తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు, తెలంగాణ యూత్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు ముదిగంటి విష్ణువర్ధన్ రెడ్డి హనుమాన్ దీక్షలో వచ్చి ఆంజనేయ స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఆయన మాట్లాడుతూ, జైశ్రీరామ్,, జై హనుమాన్ నామ స్మరణ ఎంతో గొప్పదని ప్రసిద్ధిగాంచిన ఆంజనేయ స్వామి దేవాలయం దర్శనం మహాభాగ్యమని అన్నారు ప్రజలు రైతాంగం సుభిక్షంగా ఉండాలని పాడి పంటలతో విరజిల్లాలని పూజలు నిర్వహించినట్టు తెలిపారు , కార్యక్రమంలో బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షుడు సామాజికవేత్త వలస సుభాష్ చంద్రబోస్ ,సిరిసిల్ల జిల్లా రెడ్డి సంఘం జిల్లా కార్యదర్శి ఈరెడ్డి రాజిరెడ్డి, చింతల సంపత్ రెడ్డి పాల్గొన్నారు.

## సుపరిపాలనకు స్ఫూర్తి అహల్యబాయి జీవితం

### జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

రాజమాత రాణి అహల్యబాయి హోల్కర్ గారి 30 ఏళ్ల పరిపాలన కాలం స్వర్ణయుగం లాంటిదని అన్నివర్గాల ప్రజలకు అందుబాటులో ఉన్న కులవృత్తులను చేసుకోవడానికి అన్ని రకాలుగా ప్రోత్సాహకాలు ఇచ్చి కులవృత్తులను, చేతి వృత్తులను ప్రోత్సహించిందని జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి పేర్కొన్నారు. అహల్య బాయి జన్మదినం సందర్భంగా జగిత్యాలలో నిర్వహించిన శోభయాత్రలో పాల్గొన్న గంగారెడ్డి మాట్లాడుతూ రెండు వందల డెబ్భై సంవత్సరాల క్రితమే రాణి అహల్యబాయి తన ఏలుబడిలో ఉన్న రాజ్యంలోని మహేశ్వరం వద్ద వస్త్ర పరిశ్రమలను నెలకొల్పి చేనేత వృత్తిని ప్రోత్సహించినదని ఆకాలంలోనే బంగారు, వెండితో జరి, పట్టు చీరలు తయారుచేశారని ఆచీరలు మహేశ్వరం చీరలుగా ఎంతో ప్రాచుర్యం పొంది విదేశాలకు సైతం ఎగుమతి చేశారని అన్నారు. రాణి అహల్యబాయి నిత్యం ప్రజాక్షేత్రంలో పర్యటించి రోజుకొక్క చేతివృత్తుల వారితో, కులవృత్తుల వారితో విడివిడిగా సమావేశమయి వారి సమస్యలకు పరిష్కారం చూపేవారని అంతేకాకుండ వారితో కుల, మత, వర్ణ, లింగ భేదం లేకుండా సహపంక్తి భోజనాలు కూడా చేసేవారని అందుకే ఆమెను రాజమాత అని పిలిచేవారని అన్నారు. అహల్య బాయి గారియొక్క పాలనను స్ఫూర్తిగా తీసుకొని నేడు నరేంద్రమోదీ పరిపాలన కొనసాగిస్తున్నారని అందుకే చేతి వృత్తులను, కులవృత్తులను ప్రోత్సహించడానికి విశ్వకర్మ యోజన పథకం, ఆత్మ నిర్భర్ భారత్,మేక్ ఇండియా, మేడ్ ఇండియా, స్కిల్ ఇండియా ద్వారా పారిశ్రామిక రంగాన్ని ప్రోత్సహిస్తూ ప్రపంచ ఆర్థికవ్యవస్థలో 11వ స్థానంలో ఉన్న భారతదేశాన్ని 4వ స్థానానికి తీసుకువచ్చి అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని దేశంలో ప్రాథమిక రంగం అయిన వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహిస్తూ ఎరువులపై వేలకోట్లు రాయితీలు ఇచ్చి పెట్టుబడి సాయంగా ఏడాదికి ఎకరాకు కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా అరువేల రూపాయలు ఇచ్చి రైతును రాజును చేయాలనే దృఢ సంకల్పంతో అహల్యబాయి,అంబెడ్కర్ గార్ల ఆలోచనలకు అనుగుణంగా అంత్యోదయ అనే మూల సిద్ధాంతంతో నరేంద్రమోదీ పరిపాలన కొనసాగిస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు, రుద్ర శ్రీనివాస్, గుంటుక సదశివ్ కమిటీ అధ్యక్షులు మగ్రిపెల్లి సత్యమ్,సభ్యులు సాంబారి కళావతి, దురిశెట్టి మమత,కొక్కు గంగాధర్,నలువాలా తిరుపతి, దశరథ రెడ్డి, ఆముద రాజు, భానుప్రియ, పుష్ప రెడ్డి,అన్ని మండలాల అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## కొంత నష్టపోతున్నప్పటికీ అభివృద్ధిని స్వాగతిస్తున్నాం

### కల్యాణ్ నగర్ వ్యాపారులు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

గోదావరిఖని కల్యాణ్ నగర్ ఏరియాలో విస్తరణ, అభివృద్ధి పనుల్లో కొంత నష్టపోతున్నప్పటికీ అభివృద్ధిని స్వాగతిస్తున్నామని డాక్టర్ నారాయణ, కల్యాణ్ నగర్ ఏరియా వ్యాపారులు తెలిపారు. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్నారని తెలిపారు. ఇందులో భాగంగా నగరంలో అనేక చోట్ల కూడళ్లు, రోడ్ల విస్తరణ పనులకు శ్రీకారం చుట్టారని తెలిపారు. ఇదే విధంగా కల్యాణ్ నగర్ ఏరియాలో కూడా విస్తరణ, అభివృద్ధి పనులు చేపట్టారని అన్నారు. రోడ్ల విస్తరణలో భాగంగా 10 నుంచి 15 ఫీట్ల లోపు బిల్డింగ్ కూల్చివేత చేపడుతున్నారని, అభివృద్ధి వ్యాపారులమంతా స్వాగతిస్తూ స్వచ్ఛందంగా పనులు చేయిస్తూ అభివృద్ధి పనులకు సహకరిస్తున్నామని తెలిపారు. గోదావరిఖని అర్బన్ డెవలప్మెంట్ భాగంలో 15 కిలోమీటర్ల రోడ్డు వెడల్పు, సిసి రోడ్ల నిర్మాణ భాగంలో డ్రైనేజీ కాలువలు, కాలేజీలు, ఇండస్ట్రియల్ రిజిస్టర్ ఆఫీస్, గోదావరిఖని రూపు రేఖలు మార్చడం కోసమే ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ దృఢమైన పట్టుదలతో ముందుకు సాగుతున్నారని, ఇందుకు తామంతా సహకరిస్తున్నామని తెలిపారు. గత 20 సంవత్సరాలుగా ఈ ప్రాంతం అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందని, మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత ప్రధానంగా వ్యాపార కేంద్రాల అభివృద్ధి దృష్టి సారించి ముందుకు సాగుతూ యుద్ధ ప్రాతిపదికన పనులు చేయిస్తున్నారని అన్నారు. అభివృద్ధి పనుల కారణంగా వ్యాపార్కులెన తమకు కొంత నష్టం జరిగినప్పటికీ ఎమ్మెల్యే భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని చేయిస్తున్న పనులను తాము స్వాగతిస్తూ సహకరిస్తున్నామని అన్నారు.

## జిడికె 11వ గనిలో ఉద్యోగ విరమణ సన్మానం

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 11వ గనిలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న జీదుల మనోహర్ శనివారం పదవీ విరమణ పొందారు. గని ఆవరణలో పదవీ విరమణ సన్మాన కార్యక్రమాన్ని పనిర్వహించారు. ఈ సందర్భంగా గని మెనేజర్ మల్లేష్ ఉద్యోగ విరమణ పొందిన జీదుల మనోహర్ దంపతులను ఘనంగా సన్మానించి, జ్ఞాపిక అందజేశారు. గత 29 సంవత్సరాలుగా సింగరేణిలో ఆయన అందించిన



సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. వారి శేష జీవితం సంతోషంగా గడవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సేఫ్టీ ఆఫీసర్ మల్లేష్, వెల్ఫేర్ ఆఫీసర్ రవీం దర్, వెంటిలేషన్ ఆఫీసర్ వసీం అక్రం, ఎల్‌హెచ్‌డి ఇన్‌చార్జ్ పరశురాం, నాయకులు నాయిని శంకర్, ఆరెల్లి పోశం, సిద్ధమల్ల రాజు తదితరులున్నారు.

# చొప్పదండి వార్త



## ఎస్పీని కలిసి కృతజ్ఞతలు తెలిపిన కొండగట్టు ఆలయ ఈవో

మల్యాల, ప్రభాతవార్త:



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో ఇటీవల జరిగిన పెద్ద జయంతి ఉత్సవాలను వివిధ శాఖల అధికారులతో సమన్వయంతో పోలీసు భద్రత కల్పించి విజయవంతం చేసినందుకు గాను శనివారం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్ లో జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ని కొండగట్టు ఆలయ ఈవో శ్రీకాంత్‌రావు మర్యాదపూర్వ కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు, ఈ సందర్భంగా శ్రీ స్వామివారి ప్రసాదాన్ని అందించి శాలువాతో సత్కరించారు. ఆయన వెంట ఆలయ పరిశీలకులు సునీల్ పాల్గొన్నారు.

## నేడు రెండు గ్రామాలలో విద్యుత్ అంతరాయం

మల్యాల, ప్రభాతవార్త:

మల్యాల మండలం పోతారం విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో ఆదివారం రోజు విద్యుత్ ఫీడర్లకు మరమ్మత్తు పనులు చేపడుతున్నందున , పోతారం 33/11 కె.వి విద్యుత్ స్టేషన్ పరిధిలోని పోతారం, రాజారం గ్రామాలకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని, వినియోగదారులు సహకరించాలని రామన్నపేట విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్ అకునూరి శ్రీనివాస్ కోరారు.

## చొప్పదండి నుండి వేములవాడకు ఆర్టీసీ బస్సు నడిపించాలని వినతి

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి నుండి వేములవాడకు ఆర్టీసీ బస్సులు నడిపించాలని పలువురు ప్రజలు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కు వినతి పత్రాన్ని అందజేశారు ఈ మేరకు ప్రజలు మాట్లాడుతూ జూలపల్లి ధర్మారం తదితర మండలాలలోని గ్రామ ప్రజలకు చొప్పదండి అందుబాటులో ఉంటుందని చొప్పదండి వేములవాడకు ఆర్టీసీ బస్సు నడిపిస్తే బాగుంటుందని సూచించారు ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ రాజరాజేశ్వరుని దర్శించుకోవడం కోసం కొండగట్టులోని ఆంజనేయ స్వామిని దర్శనం కోసం చాలా మంది భక్తులు వెళ్తుంటారని కరీంనగర్ నుండి వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు నేరుగా చొప్పదండి నుండి వేములవాడకు బస్సులు నడిపించాలని కోరారు ఈ సందర్భంగా శాసనసభ్యులు మేడిపల్లి సత్యం సానుకూలంగా స్పందించి ఆర్టీసీ ఉన్నతా ధికారులతో మాట్లాడి బస్సు నడిపిస్తానని హామీ ఇచ్చారు

# హై లెవెల్ బ్రిడ్జిలను నిర్మించాలి

## బీజేపీ మండల అధ్యక్షుడు మిర్యాల్కర్ బాలాజీ

ప్రభాతవార్త కొనరావుపేట:

కోనరావుపేట మండలంలో హై లెవెల్ బ్రిడ్జిలను నిర్మించాలని బిజెపి మండల అధ్యక్షుడు మీర్యాల్కర్ బాలాజీ అన్నారు. శనివారం కోనరావుపేట మండలంలోని నిమ్మపెల్లి ప్రధాన రహదారిపై ఉన్న లో లెవెల్, మూల వాగు వంతెనలను బీజేపీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... నిమ్మ పెల్లి ప్రధాన రహదారి పెంటివాగుపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణాన్ని చేపడతామని నిధులు మంజూరు అయ్యాయని ప్రగల్బాలు పలికిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంతవరకు పనులను చేపట్టకపోవడం వారి అసమర్థ పాలనకు నిదర్శనం అన్నారు. ప్రతి వర్షాకాలం బ్రిడ్జి కొట్టుకపోయి రాకపోకలు నిలిచిపోతున్నాయని మండల ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని అన్నారు. మండలంలోని పెంటి వాగు బ్రిడ్జితో పాటు కోనరావుపేట మండల కేంద్రానికి వెళ్లే రహదారి పై, మూల వాగు లో ఉన్న మూడు లో లెవెల్ వంతెనలు హై లెవెల్ వంతెన ల నిర్మాణాలు చేపడతామని అధికారంలోకి వచ్చి ఇంతవరకు వాటి ఊసే లేదన్నారు. ప్రజా సంక్షేమం కోసం పాటుపడాల్సిన నాయకులు అభివృద్ధిని మరిచారని విమర్శించారు. ఇప్పటికైనా మండలంలోని ధ్వంసమైన లో లెవెల్



బ్రిడ్జిలను హై లెవెల్ బ్రిడ్జిల నిర్మాణానికి వెంటనే నిధులు మంజూరు చేసి పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చి బ్రిడ్జిల నిర్మాణాన్ని చేపట్టకపోవడం సిగ్గుచేటన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పల్లం అన్నపూర్ణ, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి సురేష్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ రవీందర్ గౌడ్, నారాయణ,సురేష్ రావు,తీగల జయశ్రీ,దుర్గం తిరుపతి,శ్రీనివాస్ ్ద విజయ్, రాజు,సుమన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మూడు గ్రామాల్లో వికాసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమం

చందుర్తి మే 31 ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో సంపన్న రైతు దేశానికి గర్వ కారణం అనే ఉద్దేశ్యం తో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ అనే కార్యక్రమాన్ని మే 29 నుండి జూన్ 12 వరకు 15 రోజులు నిర్వహిస్తుండగా ఇందులో భాగంగా చందుర్తి మండలం లో మల్యాల, నర్సింగాపూర్, మర్రిగడ్డ గ్రామాల్లో శనివారం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాలలో నూతన సాంకేతిక పరిజ్ఞానం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల గురించి రైతులకు శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు, కృషి విజ్ఞాన కేంద్రం, జమ్మికుంట వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చందుర్తి మండలం నర్సింగాపూర్ ,మర్రిగడ్డ ,మల్యాల గ్రామంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు,. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు పంటల సాగులో ఎదురవుతున్న సమస్యలను, నూతన వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం గురించి అవగాహన కల్పించారు,. ఈ కార్యక్రమంలో భారతీయ వరి పరిశోధన సంస్థ నుండి డా.సోమశేఖర్, శ్రీకాంత్,విజయ్, సేద్య విభాగ శాస్త్రవేత్త ప్రశాంతి, గృహ విజ్ఞాన శాస్త్రవేత్త, జోనల్ వ్యవసాయ అధికారి రామారావు మండల వ్యవసాయ అధికారి అనుష రైతులకు అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రవీణ్, శారద, శిరీష రైతుల పాల్గొన్నారు.

## గోవుల సంరక్షణలో నిరక్ష్యం వహిస్తున్న అధికారులు

చందుర్తి మే 31 ప్రభాత వార్త:



గోవుల సంరక్షణలో రాజన్న ఆలయ అధికారులు నిరక్ష ్యం వహిస్తున్నారని వేములవాడ నియోజకవర్గ బిజెపి కన్వీనర్ మార్త సత్తయ్య అన్నారు. శనివారం చందుర్తి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. రాజన్న దేవుడు అంటేనే కోడె మొక్కుల దేవుడని భక్తుల విశ్వాసం కోడె మొక్కు చెల్లిస్తే బాధలు తీరుతాయి నమ్మకం ఉందని అందుకే వేములవాడ రాజరాజేశ్వర స్వామికి కోడెమొక్కుల చెల్లిస్తారన్నారు, భక్తులు ఇచ్చిన కోడెలకు సౌకర్యాలు లేక మృత్యువాత పడుతున్నాయని, దాతలు ఇచ్చిన పశుగ్రాసంలో కూడా నిరక్ష ్యం వహించి ఆలయ అధికారులు నీటిపాలు చేస్తున్నారన్నారు.ఆలయ అధికారులకు కోడె టికెట్ల ద్వారా వచ్చే ఆదాయంపై ఉన్న శ్రద్ధ గోవులను రక్షి ంచడంలో విఫలమవుతున్నారన్నారు, ఇప్పటికైనా గోవులను పశు వైద్య డాక్టర్ల పర్యవేక్షణలో ఉంచి గోవులకు రక్షణ కల్పించాలన్నారు. లేనిచో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడు తామన్నారు.

## గోశాల ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:



గత వారం నుంచి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి గోశాలలో మృత్యువాత పడుతున్న కోడెలు గురించి ్ద రాజన్న సిరిసిల్ల కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి అనారోగ్యం గురైన కోడెలకు మెరుగైన చికిత్స కోసం అరుగూరు డాక్టర్ల బృందాన్ని ఏర్పాటు చేశారు. విశ్వహిందూ పరిషత్ నాయకులు ఉట్నూరి రాధాకృష్ణ రెడ్డి గోశాలకు సంబంధించిన పూర్తిస్థాయి పశు వైద్యాధికారి, గోశాలకు సంబంధించిన లేబర్స్, సీసీ కెమెరాలు ఏర్పాటు, సిబ్బంది బయోమెట్రిక్ గురించి సలహాలు ,సూచనలు ,వసతులు గురించి కలెక్టర్ కి వివరించారు ఇట్టి కార్యక్రమంలో చేపూరి అశోక్ ,గడప కిషోర్ రావు, గౌరిశెట్టి శ్రీనివాస్, గుంటుకు పురుషోత్తం తదితరులు కలెక్టర్ తో సందర్శించి గోశాల గురించి వివరించారు

## తప్పిపోయిన పాపను అప్పగించిన పోలీసులు

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త.:

గోదావరిఖని గాంధీ చౌరస్తాలో తప్పిపోయిన 5 సంవత్సరాల ఓ పాపను వన్ టౌన్ బ్లూ క్లోట్స్ పోలీసులు కుటుంబ సభ్యులకు అప్పగించారు. శనివారం మధ్యాహ్నం 12 గంటలకు తప్పిపోయిన పాప సమాచారాన్ని ఆ ప్రాంతంలో ఉన్న కొంత మంది బ్లూ క్లోట్స్ సిబ్బందికి సమాచారం అందించగా, బ్లూ క్లోట్స్ సిబ్బంది వెంటనే స్పందించి చిన్న పాప తల్లితండ్రుల వివరాలు గుర్తించడం కోసం ఫోటోను సోషల్ మీడియా, వాట్సాప్ గ్రూపుల్లో అప్లోడ్ చేశారు. పాప బ్లూ క్లోట్స్ పోలీస్ సిబ్బంది వద్ద ఉన్నదనే సమాచారంతో పాప తల్లితండ్రులు పోలీస్ సిబ్బందిని సంప్రదించగా, పాపని తల్లితండ్రులకు అప్పగించారు. పాప ఎలా తప్పోయిందని తెలుసుకొనగా పాప తల్లితండ్రులు లక్షి ్మ నగర్లో షాపింగ్ నిమిత్తం రాగా, వారి వద్ద నుండి ఆడుకుంటూ పాప లక్షి ్మ నగర్ నుండి గాంధీ చౌక్ వైపు దారి మరిచిపోయి రావడం జరిగిందని తెలిపారు. తప్పిపోయిన ఆ చిన్నారిని తల్లితండ్రులకు అప్పగించిన బ్లూ క్లోట్స్ సిబ్బంది తిరుపతి, నవీన్‌లను వన్ టౌన్ సిఐ ఇంద్రసేనా రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. తమ పాపను అప్పగించిన వన్ టౌన్ పోలీసులకు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

# వేములవాడ వార్త

## ప్రధాని నరేంద్ర మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం

రుద్రంగి ప్రభాతవార్త:



రుద్రంగి మండల కేంద్రంలోని బిజెపి పార్టీ రుద్రంగి మండల శాఖ అధ్యక్షులు కర్ణవత్తుల వేణు గోపాల్ ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ప్రధానమంత్రినరేంద్ర మోడీ అధ్యక్షతన బుధవారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో 2025 26 సంవత్స రానికి సంబంధించి ఖరీఫ్‌పంటలకు కనీస మద్దతు ధరలనుఎంఎస్పి ప్రకటించిందని,ఈ సందర్భంగా బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు నంద్యాడపు వెంకటేష్ , బిజెపి మండల అధ్యక్షులు కర్ణవత్తుల వేణు గోపాల్ మాట్లాడుతూ.14రకాల పంటలకు మద్దతు ధర పెంచడాన్ని స్వాగతి స్తున్నామని అన్నారు.ప్రధాని మోడీ రైతుల పక్షపాతి అని మరోసారి ఋజువుచేసారని అన్నారు.పెట్టుబడి పెట్టిన ప్రతి రైతుకు 50శాతం లాభాలు వచ్చే విదంగా ప్రణాళికతో రైతు ను రాజు ను చేసే ఆలోచన తో ఈ మద్దతు ధరలను పెంచడం, ఎరువుల పై సబ్సిడీ నీ కేంద్ర ప్రభుత్వమే భరిస్తూ,రైతు పై భారం పడకుండా రైతును కాపాడటం హర్షణీయమని అన్నారు.గత ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సొమ్ము కేంద్రానిది అయితే తామే అభివృద్ధి చేస్తున్నట్టుగా చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు.ఇందిరమ్మ ఇండ్లలో కూడా కేంద్ర ప్రభుత్వ నిధులు ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం క్రింద నిధులు ఉన్నాయని అన్నారు.నియోజకవర్గ ఎమ్మెల్యే కేంద్రప్రభుత్వ నిధులతో నియోజకవర్గన్నీ అభివృద్ధి చేస్తున్నారని ఎమ్మెల్యే నిధులతో కాదని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పడాల గణేష్,తాళ్లపల్లి బాల కిషన్ రావు, గండి శ్రీనివాస్, అల్లూరి రవీందర్ , బోయ నర్సా రెడ్డి, మీసాల రవీందర్,బోయిని రాజు, మొగుళ్ల శ్రీహరి, అక్కినపల్లి నరసింగరావు, గసికంటి వెంకటేష్ ,నేవూరి కిషన్, బాసని దయానందం, బల్గాం శ్రీధర్, మల్యాల శ్రీనివాస్ ,తర్రే నరసయ్య ,భూక్యా శ్రీనివాస్, భుక్య నరేష్, ధర్నా దేవయ్య తదితరులు పాల్గొన్నారు

## మండలంలో మూడు నుండి భూభారతి రెవెన్యూ సదస్సులు

### తహసిల్దార్ శ్రీనివాస్


చందుర్తి మే 31 ప్రభాతవార్త:



చందుర్తి మండలంలో జూన్ మూడవ తేదీ నుండి 13వ తేదీ వరకు భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు చందుర్తి తహసిల్దార్ శ్రీనివాస్ తెలిపారు, మండలంలో 19 గ్రామాల్లో రెండు టీంలను ఏర్పాటు చేసి ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు రైతుల నుండి దరఖాస్తులను స్వీకరించడం జరుగు తుందని తాసిల్దార్ తెలిపారు, ఇందులో తహ సీల్దార్, ఉపతాహసిల్దార్ రెండు టీంలు గా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు, ఈ టీంలో ఆర్ ఐ, రెవెన్యూ సిబ్బందితో సభలు నిర్వహించి ఫిర్యాదులను తీసుకోవడం జరుగు తుందన్నారు, జూన్ మూడవ తేదీన అనంతపల్లి, తిమ్మాపూర్. నాలుగో తేదీన మూడపల్లి, ఆసిరెడ్డిపల్లి ఐదవ తేదీన నర్సింగపూర్, లింగంపేట ఆరవ తేదీన మరిగడ్డ,జోగాపూర్ 9వ తేదీన బండపల్లి, సనుగుల 10 వ తేదీన కిష్టంపేట, రామారావు పల్లి 11వ తేదీన చందుర్తి, ఎన్గల్ 12వ తేదీన చందుర్తి, మల్యాల 13వ తేదీన రామన్నపేట, కట్ట లింగంపేట కొత్తపేట గ్రామాల్లో భూ భారతి గ్రామసభలు నిర్వహించి రైతుల నుంచి దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందన్నారు, గ్రామసభలో హెల్ప్ డెస్క్ సెంటర్ ను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు, భూ సమస్యలు ఉన్న రైతులు భూ భారతి లో దరఖాస్తు చేసుకోవాలని తహసిల్దార్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

# చెత్తకుప్పగా మారిన సింగరేణి వాల్ ఆఫ్ కైండ్ నెస్

రామగిరి ప్రభాతవార్త:






ఆర్జీ త్రీ పరిధిలోని సెంటినరీ కాలనీ పన్నూరు ప్రధాన చౌరస్తాలో సింగరేణి సంస్థ ఏర్పాటుచేసిన వాల్ ఆఫ్ కైండ్ నెస్ నిర్వహణ లోపం,సింగరేణి అధికారుల నిరక్ష్యంతో పాడైన వస్తువులు పడేసే చెత్త కుప్పగా మారింది. పన్నూరు సెంటర్లో గల వినియోగంలో లేని పాత బస్టాండ్ ను వాల్ ఆఫ్ కైండ్ నెస్ పేరుతో తాము వాడిన వస్తువులు ఇతరులు ఉపయోగించుకునేందుకు వీలుగా ఒక క్రమ పద్ధతిలో అక్కడ ఉంచితే నిరుపేదలు అట్టి వస్తువులలో తమకు నచ్చిన వాటిని తీసుకువెళ్లి వాడుకుంటారు.అలాగే ఎవరి దగ్గరైనా తమకు అవసరం లేని బుక్స్ ఉన్నట్లయితే ఇతరులు చదువుకునే విధంగా అక్కడ క్రమ పద్ధతిలో పెట్టి, వారికి కావాల్సిన బుక్స్ తీసుకునేందుకు వీలుగా ఉండేందుకు ఏర్పాటు చేశారు.ఇంతటి సేవ నీరతితో కూడిన ఒక మంచి ఆలోచనను అప్పటి ప్రజాప్రతినిధి చేతుల మీదుగా ఏర్పాటు చేసిన వాల్ ఆఫ్ కైండ్ నెస్ ను ప్రారంభించి పట్టించుకోవడం మానేయడంతో అది కాస్త చెత్తకుప్పగా మారింది.నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో ఈ దృశ్యం ఇబ్బందిగా మారింది.ఈ దారి వెంబడే విధులకు వెళ్లే సింగరేణి అధికారులు దీన్ని చూసి కూడా పట్టించుకున్న పాపానపోలేదు.ఇప్పటికైనా అధికారులు స్పందించి దీనిని వాడుకలోకి తీసుకురావాలని స్థానికులు కోరుకుంటున్నారు.

# ఊరి కోసం సైనికుల్లా పనిచేస్తున్నారు

**-రేండ్ల దంపతుల ఆలోచన గొప్పది**
**-డి.ఎం అండ్ హెచ్.ఓ ప్రసన్న కుమారి**
**-మహిళలకు కుట్టు మిషన్ టూల్ కిట్లు పంపిణీ**

రామగిరి ప్రభాతవార్త:





మహిళలు ఆర్థికంగా సామాజికంగా రాజకీయ రంగాల్లో రాణించాలని రాష్ట్ర మహిళా బోర్డు మెంబర్ కటారి రేవతి రావు, డి.ఎం అండ్ హెచ్.ఓ ప్రసన్నకుమారి అన్నారు.రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో రెండ్ల శారద కుమారస్వామి దంపతులు శుక్రవారం ఏర్పాటుచేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ అనంతరం సర్టిఫికెట్లు,టూల్ కిట్టులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని వారు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు స్కిల్ డెవలప్మెంట్ అవసరమని దానిపై దృష్టి సారించాలని, ఉచితంగా ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణలో రాణించి ఆర్థికంగా ముందుకు వెళుతూ తమ కుటుంబానికి బాసటగా నిలవాలని మహిళలను కోరారు.అలాగే హెల్త్ డిపార్ట్మెంట్ డిఎమ్ అండ్ హెచ్ ఓ ప్రసన్న కుమారి మాట్లాడుతూ శారద కుమారస్వామి తన సొంత ఖర్చులతో ఎంతో డబ్బు వెచ్చించి ఎంతో మందికి ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణ ఇప్పించి మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేయడం పట్ల అభినందించారు. ఊరిపై మమకారంతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు,ప్రజా సేవలకు శ్రీకారం చుట్టిన రేండ్ల దంపతులు పుట్టిన ఊరు కోసం ఇద్దరూ కూడా ఒకే ఆలోచనతో తమ ఊరు అన్ని రంగాలుగా అభివృద్ధి చెందాలని, మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని అందుకోసం ఒక ప్రణాళికను ఏర్పాటు చేసుకొని అనుకున్నది సాధించాలనే గొప్ప లక్ష్యం పెట్టుకున్న దంపతులను ఈ సందర్భంగా అభినందించారు.ప్రస్తుత పరిస్థితుల్లో సొంత లాభం కోసం చూసుకునేవారు ఉన్నారని, ఇలాంటి సందర్భాల్లో కూడా నిస్వార్థంతో తమ ఊరి మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు తమ సొంత డబ్బులు వెచ్చించి వారికి చేయూతనివ్వడం ఎంతో గర్వించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఓ వీర బుచ్చయ్య, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు కంక శ్రీనివాస్, రౌతు శివ పటేల్, గ్రామ ప్రజలు,మహిళలు పాల్గొన్నారు.

## పశువుల అక్రమ రవాణా నివారణకు పటిష్ట చర్యలు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



ప్షద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త. బక్రీద్ పండుగను పురస్కరించుకొని పశువుల అక్రమ రవాణా నిరోధానికి జిల్లాలో అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నారని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 7 న బక్రీద్ పండుగ సందర్భంగా ఆవులు, ఎద్దులు, కోడె దూడలను అక్రమంగా తరలించకుండా జిల్లాలో 3 చెక్ పోస్ట్ లను బసంత్ నగర్ దుబ్బపల్లి, గుంపుల వద్ద ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. పోలీసు, పశుసంవర్ధక శాఖ అధికారులు సంయుక్తంగా చెక్ పోస్ట్ లలో విధులు నిర్వహిస్తున్నారని , ఈ చెక్ పోస్టుల 24 గంటల పాటు పనిచేస్తాయని అవసరమైతే మరో చెక్ పోస్ట్ కూడా ఏర్పాటు చేస్తామని కలెక్టర్ తెలిపారు. పశువుల తరలించే వాహనం వాహన డ్రైవర్ వివరాలు ఉన్న వారి అమ్మిన వారి వివరాలు ఎక్కడి నుంచి ఎక్కడి వరకు తీసుకెళ్తున్నారని వివరాలను అధికారులు పరిశీలిస్తారని తెలిపారు. మరియు పశువుల మార్కెట్ (సంత)లో కూడా పశువులను కొనడం కానీ అమ్మడం కానీ చేయడం వెంటనే నిలిపివేయాలని, బక్రీద్ పండుగకు అక్రమంగా ఆవులు ఎద్దులు లేక దూడలను రవాణా అడ్డుకోవడం లక్ష్యంగా పనిచేస్తున్నామని ప్రజలు కూడా పూర్తిగా సహకరించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మంత్రికి ఘన స్వాగతం పలికిన పెద్దపల్లి ఎమ్మెల్యే

పెద్దపల్లి, ప్రభాతవార్త:



శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కకు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు ఘన స్వాగతం పలికారు. పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలోని ఎమ్మెల్యే నివాసంలో మంత్రి సీతక్కకు ఎమ్మెల్యే విజయ రమణా రావు ఘన స్వాగతం పలికి, శాలువా కప్పి సన్మానించారు. మంచిర్యాల జిల్లా నుంచి హైదరాబాద్కు వెళ్తున్న క్రమంలో కాసేపు ఎమ్మెల్యే నివాసంలో ఉండి తిరిగి హైదరాబాద్ పయణం అయ్యారు.

# మంథని వార్త

## ప్రపంచ పొగాకు వ్యతిరేక దినంపై అవగాహన

రామగిరి ప్రభాతవార్త:



ప్రపంచ పొగాకు వ్యతిరేఖ దినం పురస్కరించుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బేగంపేట్ కు సంబంధించి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో ఎమ్.ఎల్.హెచ్.పి డి.రూప,నవ్య శ్రీ ఆధ్వర్యంలో శనివారం రామగిరి మండలం లోని ముస్త్యాల,పన్నూరు గ్రామాల్లో వేరువేరుగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మద్యపానం,ధూమపానం ఆరోగ్యానికి హానికరం అంటూ, యువత ఎక్కువ చెడు అలవాట్లకు గురవుతున్నారు కాబట్టి తల్లిదండ్రులు గమనించాలన్నారు.ధూమపానం, మద్యపానం వల్ల వచ్చే కాన్సర్ వ్యాధులు,టీబి వాటి లక్సణాల గురించి వివరించారు.ఈ కార్యక్రమం లో ఏ ఎన్ ఏం శోభా, స్వరూప, శారదా, రాణి ఆశ వర్కర్లు శిరీష, రాజేశ్వరి,నీలా,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పాఠ్య పుస్తకాల పంపిణీ

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాత వార్త:



మండలం లోని ఆయా గ్రామాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న పాఠ్యపుస్తకాలను శనివారం మండల విద్యాధికారి ఎస్ మహేష్ విద్యార్థిని విద్యార్థులకు అందించా ఇప్పటికే నోటు పుస్తకాలు సైతం అన్ని పాఠశాలలకు అందించినట్లు మండలాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**-సింగరేణి ఆర్జీ 2 సేవా అధ్యక్షురాలు వనజా వెంకటయ్య**

యైటింక్లయిన్కాలనీ, ప్రభాతవార్త:



రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించాలని సింగరేణి ఆర్జీ 2 ఏరియా సేవా అధ్యక్షురాలు వనజా వెంకటయ్య తెలిపారు. శనివారం సిఇఆర్ క్లబ్లో సేవా మహిళలతో సమావేశం నిర్వహించి వేడుకలలో స్టాల్స్ ఏర్పాటు, సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాట్లపైన సమీక్షా నిర్వహించారు. సిఇఆర్ క్లబ్లో నిర్వహించే ప్రధాన వేడుకల్లో మహిళలచే కోలాటం, మహిళలచే తయారు చేసిన ఉత్పత్తుల స్టాల్స్ ఏర్పాటు, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కావాలని వారు కోరారు. ఈ సమావేశంలో డివైపిఎం శ్యామ్ ప్రసాద్, లేడీస్ క్లబ్ సభ్యులు లీలావతి రాముడు, కవితా అనిల్ కుమార్, శారధ మాధవ రావు తదితరులున్నారు.

# పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

**ఎండపల్లి,ప్రభాతవార్త:**

పౌర హక్కుల పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, భారత రాజ్యాంగం ప్రతి ఒక్కరికి హక్కులు కల్పించిందని మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి, తహశీల్దార్ ఎడ్ల అనిల్ కుమార్ అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం మండలంలోని గుల్ల కోట గ్రామంలో అంబేద్కర్ సంఘ భవనం వద్ద ఏర్పాటు చేసిన పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రతి పౌరునికి స్వేచ్ఛ, సమానత్వం, అవకాశాలు కల్పించిందని వాటిని సద్వినియోగం చేసుకొని అభ్యున్నతి సాధించాలని అన్నారు. కాగా ప్రతినెల మండలంలోని వివిధ గ్రామాలలో జరుగుతున్న పౌర హక్కుల దినోత్సవానికి పౌరుల హక్కులపై అవగాహన కల్పించాల్సిన పోలీస్ శాఖ నుండి అధికారులు ఎవరు ఈ కార్యక్రమానికి హాజరు కాకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి మండల ఇంచార్జ్ తహాశిల్దార్



గ్రామ ప్రత్యేక అధికారి ఎడ్ల అనిల్ కుమార్, ఎంఏఓ మహేష్ ఏపీవో అనిల్, ఆర్ ఐ, అన్వేష్, ఏ ఈ సమ్మయ్య, సూపర్వైజర్ మనోరమ, ఏపీఎం చంద్రకళ ,వసతిగృహ సంక్షేమ అధికారి ఎండి అప్సర్ ,పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు కారోబార్ వెంకటేష్ ,సెర్ప్ సిసి తిరుపతి, అంగన్వాడి టీచర్స్ మహిళా సంఘాల ప్రతినిధులు ఆశా వర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు,

# కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్

**ధర్మారం ప్రభాతవార్త:**



ధర్మారం మండలంలో శనివారం స్థానిక ఎంపీ డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసినా కళ్యాణ లక్షి  మ్మ, సీఎంఆర్ఎఫ్ చెక్కల పంపిణీ కీ ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష మ్మణ్ కుమార్ ధర్మపురి నియోజకవర్గం లోని ధర్మారం మండలంలో పలు గ్రామాలకు చెందిన కళ్యాణ లక్షి  మ్మ మరియు షాదీ ముబారక్ చెక్కులు మరియు సీఎంఆర్ఎఫ్ చెక్కులు 33 లక్షల 888,500 రూపాయల విలువగల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను, సుమారు 78 లక్షల రూపాయల విలువ గల 77 కళ్యాణ లక్షి  మ్మ షాదీ ముబారక్ చెక్కులను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే మాట్లాడుతూ జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాజీవ్ యువ వికాస పథకం అప్లికేషన్లు 213 లక్షల రూపాయలు లోపు ఉన్న వారుకీ 217 మంది దరఖాస్తు పెట్టుకున్నారు, ఆన్లైన్ ద్వారా 30 రోజుల్లో కొత్తగా రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతుంది మరి ఈ ప్రభుత్వం ఏ ప్రభుత్వం ఇవ్వాలి సన్న బియ్యం ఇవ్వడం జరుగుతుంది. మహిళా సోదరీ మణులకు ఫ్రీ బస్సును, మన సీఎం రేవంత్ రెడ్డి ఆరు గ్యారెం టీలు చేసేందుకు ఆ దేవుడు చల్లగా ఉంటే శక్తి ముఖ్యమంత్రికి ఇవ్వాలని కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, ఎంపీడీవో సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు మార్కెట్ చైర్మన్ రూపులా నాయక్, వైస్ చైర్మన్ లింగయ్య, కాంగ్రెస్ ధర్మారం మండల అధ్యక్షులు తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు ఓరెం చిరంజీవి, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ముగిసిన వేసవి శిక్షణ శిబిరం

**గొల్లపల్లి, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ,జిల్లా యువజన మరియు క్రీడా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వేసవి వాలీబాల్ శిక్షణ శిబిరం శనివారం తో ముగిసింది. మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల విద్యార్థులు ఈ శిబిరం లో నెల రోజుల పాటు శిక్షణ పొందారు. ఈ శిక్షణ ముగింపు సందర్భంగా వేసవి కాల ఉచిత శిక్షణ శిబిరం లో నేర్చుకున్న బాల, బాలికలు నిత్య సాధన చేస్తూ వాలీబాల్ లో మంచి క్రీడాకారులుగా ఎదగాలని పలువురు ఆకాంక్షి  ంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గురిజెల బుచ్చిరెడ్డి,మండల వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు మండల జగన్, శిక్షకులు తాండ్ర పవన్ ,క్రీడాకారుల తల్లిదండ్రులు చెవులమద్ది గంగాధర్, నేరెళ్ళ మహేష్, కట్కూరి సతీష్, కానిస్టేబుల్ తిరుపతి, ఏనగందుల రమేష్, ఏనగందుల గణేష్, సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు,ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

**ధర్మపురి, ప్రభాతవార్త:**

ధర్మపురి మండలం, రాయపట్నం గ్రామానికి చెందిన గుడిసెలు సత్తయ్య (44) అప్పుల బాధ భరించలేక ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్ఐ ఉదయ్ కుమార్ తెలిపిన ప్రకారం వివరాలు ఎలా ఉన్నాయి. రెండేళ్ల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో సత్తయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. పక్షవాతానికి గురవడంతో చికిత్స కోసం అప్పులు చేశాడు. పని చేయలేని స్థితి ఏర్పడడంతో అప్పులు తీర్చలేకపోయాడు. ఒకవైపు అప్పులు మరోవైపు అనారోగ్యంతో తీవ్ర మనస్థాపానికి గురైన చంద్రయ్య ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు ఎస్సై కలిపారు .

## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన ప్రభుత్వ చీఫ్ విప్

**ధర్మపురి,ప్రభాతవార్త:**



ధర్మపురి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ అక్కనపల్లి సునీల్ కుమార్ కొద్దిరోజుల క్రితం గుండెపోటుతో మృతిచెందగా మృతుని కుటుంబ సభ్యులను ధర్మపురి ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష మ్మణ్ కుమార్ శనివారం పరామర్శించి సంతాపం ప్రకటించారు. సునీల్ కుమార్ అకస్మాత్తుగా మరణించడం చాలా బాధాకరమని, అతడి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. సందర్భంగా ఆయన వెంట స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## నేత్రదాత కుటుంబానికి అభినందన పత్రం

**ఓదెల ప్రభాతవార్త :**

ఓదెల మండలం నేత్రదానం మహా పుణ్యకార్యం అని ఓదెల మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి సీహెచ్ లింగమూర్తి, కార్యదర్శి భీష్మచారి, ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు అన్నారు. గోదావరిఖని 5 ఇంక్లైన్ ఏరియాకు చెందిన రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి ముత్యాల కనకయ్య అలియాస్ మొండయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన నేత్రాలను కుటుంబ సభ్యులు సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దానం చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని శనివారం నేత్రదాత సంస్మరణ సభను సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు నిర్వహించారు. తండ్రి నేత్రాలను దానం చేసిన కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ అభినందన పత్రాన్ని మాజీ సర్పంచ్ మహేందర్ చేతుల మీదుగా అందజేసి కుటుంబ సభ్యులను అభినందించారు. నేత్ర, అవయవ, శరీర దానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## రోడ్డుపై ఇసుకమేటలు... ప్రమాదాల బారిన వాహనదారులు..

**గొల్లపల్లి, ప్రభాతవార్త :**



వరద నీటితో కొట్టుకు వచ్చిన మట్టి, ఇసుక రోడ్డుపై పేరుకుపోవటంతో ద్విచక్ర వాహనదారులు నిత్యం ప్రమాదాల బారిన పడుతున్నారు. ధర్మారం, జగిత్యాల ప్రధాన రహదారిపై గొల్లపల్లి మండల కేంద్రంలో వరద తాకిడితో మట్టి, ఇసుక కొట్టుకు వచ్చి స్టేట్ బ్యాంకు నుండి యూనియన్ బ్యాంక్ వరకు రోడ్డుపై ఇసుక,మట్టి పేరుకుపోవటంతో ద్విచక్ర వాహనాలు స్కిడ్ అవ్వడం, ఇతర వాహనాలు అదుపుతప్పటంతో ద్విచక్ర వాహనదారులు గాయాల పాలవుతున్నారు. కొన్ని సందర్భాలలో ప్రాణాపాయం తప్పి గాయాలైన సంఘటనలు ఉన్నాయి. ఆర్ అండ్ బి, గ్రామపంచాయతీ అధికారుల నిరక్ష  ్యం కారణంగా రోడ్డుపై నిలిచిన మట్టి,ఇసుక మేటలను తొలగించకపోవటం వల్ల వాహనాలు స్కిడ్ అవుతున్నాయని ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుపై ఉన్న ఇసుక, మట్టి మేటలను తొలగించాలని వాహనాదారులు కోరుతున్నారు.

## నృసింహాలయంలో భక్తుల రద్దీ

**ధర్మపురి, ప్రభాతవార్త:**



జేష్ట మాసం శనివారం సందర్భంగా ధర్మపురి శ్రీ లక్మనరసింహస్వామి దేవాలయాన్ని భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకోవడంతో ఆలయంలో భక్తుల రద్దీ పెరిగింది. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు గోదావరి స్నానాలు ఆచరించిన అనంతరం లక్షీ  మ్మ నరసింహా స్వామి ఆలయంతో పాటు అనుబంధ దేవాలయాలను దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. ఆలయంలో ఉదయం నుండి సాయంత్రం వరకు భక్తుల సందడి కనిపించింది.

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

**ఎండపల్లి ప్రభాతవార్త:**

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని మండల



వ్యవసాయాధికారి కామల్ల మహేష్, ఎస్ఐ ఆర్ ఉమాసాగర్ పేర్కొన్నారు. మండలంలోని పలు విత్తన, ఎరువుల దుకాణాలను శనివారం వారు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విత్తనాల దుకాణాల్లో స్టాక్ రికార్డులు, విత్తన బిల్లులను పరిశీలించారు. రైతులు విత్తనాలు కొనేటప్పుడు తప్పనిసరిగా బిల్లు అడిగి తీసుకోవాలన్నారు,అలాగే ప్రత్తి విత్తనాలు అయినా బీటి 3 నకిలీ విత్తనాలు ఎవరు అమ్మిన కఠిన చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు. వీరి వెంట వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# రాజన్న ఆలయ కోడెల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- -జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- -అకాల వర్షాలు, అనారోగ్య కారణాలతో 8 కోడెలు మృతి
- -గోవుల మృతిపై అసత్య ప్రచారాలు చేయవద్దు
- -ఐదుగురు పశువైద్యాధికారులతో నిత్యం గోవులకు వైద్య చికిత్సలు
- -త్వరలో కోడెల పంపిణీకి ఏర్పాట్లు
- -తిప్పాపూర్ గోశాలలో ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి గోశాలలోని కోడెల సంరక్షణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వేములవాడ తిప్పాపూర్ లోని గోశాలను కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోవులకు అందిస్తున్న మేత, ఇతర పదార్థాల నాణ్యత , పరిసరాలను పరిశీలించారు.అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ అకాల వర్షాలు, అనారోగ్య కారణాలతో 8 కోడెలు మృతి చెందాయని తెలిపారు. మిగతా ఏ కోడెలు మృతి చెందలేదని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో అనవసరపు అసత్య ప్రచారాలు చేయవద్దని సూచించారు. పశు వైద్యాధికారులు అంజిరెడ్డి, రాహుల్, అభిలాష్, సాహితి, దీప్తి ఆధ్వర్యంలో కోడెలకు నిరంతరం వైద్యం అందిస్తున్నామని తెలిపారు. కోడెల సంరక్షణను మరింత బాధ్యతగా చూసుకోవాలని సూచించారు. నిత్యం వాటికి అందించే దాణా, మేత విషయాన్ని జాగ్రత్తగా పరిశీలించాలని ఆదేశించారు. నిత్యం పచ్చి గడ్డి పెట్టాలని, గోశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. త్వరలో కోడెల పంపిణీకి తగు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.

# రేపటి నుంచి జిల్లాలో స్లాట్ బుకింగ్...

- - సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలు
- - స్లాట్ బుకింగ్ ప్రక్రియతో రిజిస్ట్రేషన్ సులభం
- - కార్యాలయాల వద్ద నిరీక్షణకు తెర

సిరిసిల్ల బ్యూరో, మే 31, ప్రభాతవార్త :




ప్రజలకు సమర్థవంతంగా వేగంగా పారదర్శకంగా సేవలను అందించేందుకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ఆధునీకరిస్తున్నారు. డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్ల కోసం గంటల తరబడి నిరీక్షించే పని లేకుండ సులబంగా అయ్యేలా కార్యాలయాలను తీర్చిదిద్దుతున్నారు. స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలో చేపట్టిన సంస్కరణల్లో బాగంగా జూన్ రెండవ తేది నుంచి అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విదానానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అందులో బాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో కూడ సోమవారం నుంచి స్లాట్ బుకింగ్ ద్వారానే రిజిస్ట్రేషన్ అందుబాటులోకి రానుంది. ప్రాపర్టీ అమ్మకాలు, కొనుగోలులోఎలాంటి అవినీతి అక్రమాలకు తావు లేకుండ స్లాట్ బుకింగ్ పద్ధతిని ప్రవేశపెడుతున్నారు. ఈ స్లాట్ బుకింగ్ ద్వారా రిజిస్ట్రేషన్ల ప్రక్రియ మరింత సులబంగా జరుగుతుందని బావిస్తున్నారు. ఇప్పటి వరకు మధ్యవర్తులదే కార్యాలయాల వద్ద హవా నడుస్తుండగా ఇకపై సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాల వద్ద గంటల తరబడి నిరీక్షణకు తెరపడనుంది. ఇప్పటి వరకు స్లాట్కు సంబంధం లేకుండ కార్యాలయాల్లో నేరుగా రిజిస్ట్రేషన్లు జరుగుతుండగా ఇకపై తప్పని సరిగా స్లాట్ బుకింగ్ చేసుకుంటేనే రిజిస్ట్రేషన్లు జరుగుతాయి. ఇప్పటి వరకు పలు చోట్ల ప్రయోగాత్మకంగా స్లాట్ బుకింగ్ విదానం అమలు చేయగా జూన్ రెండు నుంచి అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలు చేస్తున్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఉదయం 10.30 గంటల నుంచి మద్యాహ్నం 1.30 వరకు తిరిగి మద్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు స్లాట్ బుకింగ్ చేసుకునే అవకాశం కల్పించారు. ఈ విదానంలో డబుల్ రిజిస్ట్రేషన్లు, ప్రభుత్వ భూములను రిజిస్ట్రేషన్లు చేయడం కుదరదు. ప్రస్తుతం జిల్లాలోని సిరిసిల్ల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో 35 నుంచి 40 వరకు రిజిస్ట్రేషన్లు అవుతుండగా వేములవాడలో 30 నుంచి 40 వరకు జరుగుతున్నాయి. ప్రతి రోజు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో 48 స్లాట్లు మాత్రమే కేటాయించారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో శనివారం సాయంత్రం వరకు మాత్రమే రిజిస్ట్రేషన్లకు అనుమతి ఇచ్చారు. గతంలో ప్రాపర్టీ రిజిస్ట్రేషన్ అంటేనే గంటల తరబడి కార్యాలయాల వద్ద ఉండాల్సి వచ్చేది.

## స్లాట్ బుకింగ్ విదానం అమలు

- ఆర్వివి స్వామి, సబ్ రిజిస్ట్రార్, సిరిసిల్ల



జూన్ రెండు సోమవారం నుంచి స్లాట్ బుకింగ్ విదానం ద్వారానే రిజిస్ట్రేషన్లు జరుగుతాయి. శనివారం సాయంత్రం నుంచి రిజిస్ట్రేషన్ల ప్రక్రియ నిలిపి వేయడం జరుగుతుంది. స్లాట్ పద్ధతిలో ప్రతి రోజు 48 వరకు బుకింగ్ చేసుకొని భూ రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చు ఇకపై నేరుగా కార్యాలయానికి వచ్చి రిజిస్ట్రేషన్ చేసుకోవడం కుదరదు. స్లాట్ విదానం ద్వారా సమయం కూడ ఆదా అవుతుందని ప్రజలకు కార్యాలయం వద్ద నిరీక్షించే అవకాశం ఉండదు. సోమవారం నుంచి అమలు కానున్న స్లాట్ ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని ప్రజలకు ఫ్లెక్సీ ద్వారా తెలియజేయడం జరిగింది.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

- జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ చేస్తుందని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. కోరుట్ల మండలంలోని మోహన్ రావు పేట గ్రామంలో శనివారం రైతు వేదిక లో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోహన్రావు పేట గ్రామంలో 414 మంది ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులు చేసుకోగా 114 మంది అర్హులుగా గుర్తించి మంజూరు పత్రాలు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల రెవిన్యూ డివిజనల్ అధికారి జీవా కర్రెడ్డి, హౌసింగ్ పిడి ప్రసాద్, ఎమ్మార్వో కృష్ణ చైతన్య, ఎంపిడీవో ఒడెల రామకృష్ణ, సంబంధిత అధి కారులు పాల్గొన్నారు.



## మధురానగర్ లో సిసి రోడ్లను ప్రారంభించిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, ఎమ్మెల్యే

గంగాధర,ప్రభాత వార్త:



గంగాధర మండలం మధుర నగర్ లో శనివారం రోజున ఎన్ఆర్ఈజిఎస్ నిధులతో సిసి రోడ్లను కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్, చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ చొప్పదండి నియోజకవర్గం లో గంగాధర మండలానికి ఎన్ఆర్ఈజిఎస్ కింద రెండు కోట్ల 63 లక్షల నిధులు మంజూరు చేశామని వాటితో పలు అభివృద్ధి పనులు చేస్తామని అన్నారు. రాబోయే రోజుల్లో కూడా కేంద్రం నుండి నిధులు తెచ్చి ఈ నియోజకవర్గానికి అభివృద్ధి పనులు చేస్తామని అలాగే పార్టీలకు అతీతంగా ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు.చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ .....కేంద్రం నుండి వచ్చిన ఎన్ఆర్ఈజిఎస్ నిధులు మరియు ఎమ్మెల్యే కోటా కింద వచ్చిన నిధులు దాదాపు 5కోట్లకు పైగా గంగాధర మండలానికి మంజులు చేశామని ఈ నిధులతో ప్రతి గ్రామంలో సిసి రోడ్లను డ్రైనేజీలను నిర్మిస్తామని తెలిపారు. గత పది సంవత్సరాలుగా నియోజకవర్గం కుట్టు పడిందని గతంలో బండి సంజయ్ తో సమన్వయం లేక దీని నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదని తెలిపారు. ఇప్పుడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా నిధులతో నియోజకవర్గాన్ని రానున్న మూడు నాలుగు సంవత్సరాల్లో మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దామని తెలిపారు.

## ప్రైవేట్ ఆస్పత్రులు నిబంధనలు పాటించాలి

-జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ప్రైవేట్ ఆస్పత్రులపై ప్రత్యేక నిఘా ఉంచాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు జిల్లా స్థాయి బహుళ సభ్యుల అధికారిక సమావేశం(పి సి, పి ఎన్ డి టి యాక్ట్ 1994) సమావేశం బుధుమజ్జి సత్యప్రసాద్ జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్, చైర్ పర్సన్ డి ఎల్ ఎం ఎం ఏ ఏ అధ్యక్షతన జిల్లా కలెక్టర్ కార్యాలయం లో శనివారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ బేటి బచావో బేటి పడావో అనే విస్తృతమైన ప్రచార కార్యక్రమంలో భాగంగా జిల్లా అంతటా అవగాహన శిబిరాలు నిర్వహించాలని తెలిపారు.గర్భవతిగా నమోదు అయినప్పటి నుండే ఆశా కార్యకర్తలు ఇంటికి వెళ్లి కౌన్సిలింగ్ చేయవలెనని తెలిపారు. స్కానింగ్ సెంటర్లలో గర్భవతులకు స్కానింగ్ చేసినప్పుడు విధిగా ఫారం ఆఫ్ లను నింపవలెనని దానిని ఆన్లైన్లో నమోదు చేయవలెను అదేవిధంగా అబార్షన్ జరిగినటువంటి వారిపైన ప్రత్యేక శ్రద్ధ చూపించవలెనని ,ఏ కారణం చేత అబార్షన్ అయిందో గ్రహించవలెనని ఆదేశించారు.జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో దరఖాస్తు చేసుకున్నటువంటి మూడు నూతన స్కానింగ్ రిజిస్ట్రేషన్ సెంటర్స్ మరియు 10 రెన్యువల్ సెంటర్స్ కు అనుమతి ఇచ్చే విషయం గురించి కలెక్టర్కు నివేదించడం జరిగిందనీ తెలిపారు. కమిషనర్, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ ఆదేశానుసారం స్పెషల్ డ్రైవ్ లో భాగంగా నిబంధనలు అతిక్రమించిన మూడు స్కానింగ్ సెంటర్లకు జరిమానా విధించడం మరియు హెచ్చరిక నోటీసులు జారీ చేయడం గురించి వివరించారు. మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ స్కానింగ్ సెంటర్ రిజిస్ట్రేషన్ కోసం అమలవుతున్న నియమ నిబంధనలను కమిటీ తో చర్చించారు.ప్రతినెల ఫార్ మ్ ఆఫ్ ఆన్లైన్ పోర్టల్ లో పొందు పరుచడం. 5వ తారీఖు లోపల వారికి కేటాయించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల కార్యాలయంలో సమర్పించవలెనని సూచించారు. ప్రస్తుతం జిల్లాలో 78 స్కానింగ్ సెంటర్స్ అనుమతి పొంది ఉన్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ హేమంత్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి కోశాధికారి డాక్టర్ సుధీర్ ,హెల్త్ ఎడ్యుకేటర్స్ కటుకం భూమేశ్వర్ , తరాల శంకర్, ఆరోగ్య విస్తీర్ణ అధికారి రాజేశం ఆరోగ్య పర్యవేక్షకులు శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలి

### -- మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:* తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నుండి 100 రోజుల వరకు ఏర్పాటు చేసిన ప్రతి కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది, సంఘ సభ్యులు విధిగా కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావ పతాక ఆవిష్కరణ మొదలుకొని సెప్టెంబర్ 9వ తేదీ వరకు కార్యక్రమాలు ఉన్నాయన్నారు. ప్రతి కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బందితో పాటు మెప్మా సిబ్బంది, సంఘ సభ్యులు పలు కార్యక్రమాలలో హాజరు కావాలని ఆయన తెలిపారు. వార్డులలో డ్రైన్, నాళాలు గుర్తించాలని, చెత్త సేకరణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలన్నారు. చెత్త సేకరణ కార్యక్రమాలపై వార్డులలో ప్రజలకు మరొక్కసారి అవగాహన కల్పించాలన్నారు. ప్రజలకు మరింత చేరువ కావడానికి సోషల్ మీడియాలతో ప్రచారం చేయాలని, చెత్త సేకరణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావడానికి, పరిసరాల పరిశుభ్రత పాటించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పారిశుధ్య కార్మికులతో పాటు సంఘ సభ్యులు ర్యాలీలో ప్రతి సంఘం నుండి పాల్గొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి. రాజిరెడ్డి, ఏఈ నరేష్, వికాస్, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, వాణి, టిపిబిఒ దీపిక, శానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్, సదానందం, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్రీకాంత్, మెప్మా సిఎల్ఆర్పిలు జ్యోతి, మంజుల, సిబ్బంది రాజేందర్, కుమార్, ఉస్మాన్ పాషా, సంతోష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడిని సన్మానించిన మైనార్టీ నాయకులు

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:* జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ధర్మారం గ్రామానికి చెందిన పెండెం సర్వేశం తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా నియామకం కావడం పట్ల ధర్మారం గ్రామానికి చెందిన మైనార్టీ నాయకులు శనివారం సర్వేశం ను శాలువాతో ఘనంగా సన్మానించారు. చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సన్మాన కార్యక్రమంలో మైనార్టీ నాయకులు మహమ్మద్ సలీం పాషా, మహమ్మద్ అక్బర్ పాషా, మహమ్మద్ ఫజలుల్ రెహమాన్, అంకూస్ తదితరులు పాల్గొన్నారు.



## మైనర్ బాలికను అపహరించిన వ్యక్తిపై కేసు నమోదు

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:* మైనర్ బాలికను అపహరించిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు జమ్మికుంట సిఐ సుధగాని రామకృష్ణ గౌడ్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఆబాది జమ్మికుంట కు చెందిన కనకం శ్రీకాంత్ అనే వ్యక్తి మైనర్ బాలికను తన తల్లిదండ్రులకు తెలియకుండా అపహరించినట్లు, మైనర్ బాలిక పిన్ని దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు.

## అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ గృహాలు.....

*వీణవంక, ప్రభాత వార్త:* అర్హులైన నిజమైన నిరుపేదలకు గృహాలు మంజూరి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అతిథి దెవలపర్స్ అధినేత మండల కాంగ్రెస్ పార్టీ యువనేత కొమ్మిడి రాకేష్ రెడ్డి అన్నారు. మండలంలోని ఎలబాక గ్రామానికి చెందిన నల్లగొండ భాగ్యమ్మ, పిల్లి పద్మలకు, అదే విధంగా నర్సింగాపూర్ గ్రామానికి చెందిన దర్శనాల హేమంత్, ఉండాడి పోచమ్మలకు ఇందిరమ్మ పథకం ద్వారా గృహాలు మంజూరీ కాగా శనివారం భూమి పూజ చేశారు. అనంతరం రాకేష్ రెడ్డి మాట్లాడుతూ విడతల వారీగా గృహాలు అర్హులకు అందుతాయని, ఎవ్వరూ అధైర్యపడవద్దని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు నల్ల కొండాల్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు శ్రీపతి రెడ్డి, సతీష్ గౌడ్, యూత్ ఉపాధ్యక్షులు సతీష్ కుమార్, ఎలబాక గ్రామశాఖ అధ్యక్షుడు తోకల సంపత్ రెడ్డి తో ఇందిరమ్మ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## జమ్మికుంట చేనేత సంఘాన్ని సందర్శించిన బిజెపి నాయకులు

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:* రాణి అహిల్యా బాయి హోల్కర్ త్రిశత జయంతి ఉత్సవాల సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని చేనేత సంఘాన్ని శనివారం బిజెపి జమ్మికుంట పట్టణ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు



మాట్లాడుతూ అహిల్యా బాయి హోల్కర్ గొప్ప పరిపాలనాదక్షురాలు, హిందూ మందిరాల పునర్నిర్మాత మాతా అని కొనియాడారు. 300వ జయంతి ఉత్సవాల సందర్భంగా ఆమె చేసిన గొప్ప పనులను ప్రజలకు తెలియచేసి చరిత్రలో ఆమెకు సరైన స్థానం మనం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ బిజెపి అధ్యక్షుడు కొలకాని రాజు, జిల్లా ఓబిసి ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, మహిళ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి కంకణాల రమాదేవి, ఇటుకాల స్వరూప, నిరుపరాణి, కేస స్వరూప, కనుమల్ల లక్ష్మి, మోట్టె అనిత, కొండ్ర సులోచన, కేశపురం శ్రావణి, పల్లెపు రవి, కొండ్లె నగేష్, ఎదులాపురం అశోక్, యాంసాని సమ్మయ్య, మోడం రాజు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మున్సిపల్ చైర్మన్

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:* జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో బిల్ కలెక్టర్ గా విధులు



నిర్వహిస్తున్న పులాల కుమార్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా మృతుని కుటుంబ సభ్యులను జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర రావు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మృతుని కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కుమార్ మృతి చాలా బాధాకరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ దయ్యాల శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు బోగం వెంకటేష్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ప్రణవ్ బాబు పరామర్శ

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:* హుజురాబాద్ పట్టణంలో అనారోగ్యంతో మృతి చెందిన రిటైర్డ్ టీచర్ పంజాల రాఘవులు గౌడ్, ఒడ్నాల కమలమ్మ కుటుంబ సభ్యులను హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు శనివారం సందర్శించి పరామర్శించారు. వారి మృత దేహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ప్రణవ్ బాబు వెంట సొల్లు బాబు, దశరథం, కొల్లూరి కిరణ్, మేకల తిరుపతి, గూడూరి స్వామి రెడ్డి, వడ్లూరి విజయ్ కుమార్, ఆర్కే రమేష్, గంజి జయవర్ధన్, అల్లి రమేష్, మక్కపల్లి రమేష్, సలీం పాల్గొన్నారు.



## ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవ ర్యాలీ

*జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:* పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చందు పర్యవేక్షణలో వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని ఆరోగ్య ఉప కేంద్రాల వైద్య సిబ్బంది శనివారం పొగాకు వ్యతిరేక దినోత్సవం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్యశాఖ సిబ్బంది మాట్లాడుతూ ధూమపానం చేయడం వల్ల వచ్చే అనారోగ్య సమస్యలను,



సిగరెట్ వినియోగం వల్ల వచ్చే నష్టాలను, పొగాకు ఒక జీవితమే కాకుండా కుటుంబాన్ని చిన్నాభిన్నం చేస్తుందని ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. భారత ప్రభుత్వం పొగాకును కొన్ని బహిరంగ ప్రదేశాల్లో వినియోగించడం నిషేధికరించిందని, అందుకే ప్రతి సంవత్సరం పొగాకు, ధూమపానం తీసుకోవడం వల్ల వచ్చే అనారోగ్య సమస్యల గురించి అవగాహన కల్పించేందుకు మే 31 తేదీన పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని జరుపుకుంటారని తెలిపారు. పొగాకు వినియోగాన్ని తగ్గించుకుంటూ పోవడమే ఈ దినోత్సవ ప్రధాన లక్ష్యమని, పొగాకును వినియోగించడం వల్ల ఎలాంటి దుష్ప్రభావాలు కలుగుతాయో అంతేకాకుండా పొగాకును వాడడం వల్ల భవిష్యత్తు తరాలకు ఎలాంటి నష్టాలు జరుగుతాయో ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం.ఎల్.హెచ్.పి డాక్టర్లు డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ చందన, డాక్టర్ మహోన్నత పటేల్, డాక్టర్ పరహానుద్దీన్, డాక్టర్ హిమబిందు, డాక్టర్ సంధ్య, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, సూపర్ వైజర్లు రత్నకుమారి, అరుణ, కుసుమ కుమారి, సదానందం, ఆరోగ్య శాఖ సిబ్బంది నరేందర్, సరళ, వనజ, సావిత్రి, సాజిదా పర్వీన్, రాధా, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## ఏసిపి మాధవి ని కలిసిన వివిధ సంఘాల నాయకులు

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:* హుజురాబాద్ ఏసిపి గా పదవి బాధ్యతలు స్వీకరించిన వాసంశెట్టి మాధవి ని శనివారం పలు సంఘాల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని ఏసిపి ని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, సామాజిక కార్యకర్త వర్దినేని రవీందర్ రావు, రాజేందర్, భాస్కర్, ధనవర్ల రాజు, మైకల్ రాజేందర్, సమ్మయ్య, చింత శ్రీనివాస్, తులసి లక్ష్మణమూర్తి, రమాదేవి, కుమార్, శ్రీధర్, అనిల్, బిసి సిటిజన్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, ఉపాధ్యక్షులు ఆలేటి రవీందర్, ప్రధాన కార్యదర్శి సందెల వెంకన్న, కోశాధికారి ఆకుల సదానందం, కార్యదర్శి ఉప్పు శ్రీనివాస్ పటేల్, సభ్యులు మాజీ సర్పంచ్ పరంధాములు, తాటిపాముల కనకయ్య, సాగర్, ఇప్పలపల్లి చంద్రశేఖర్, బుర్ర కుమార్ గౌడ్, ట్రస్మ మండల అధ్యక్షులు వకులాభరణం వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి పొరెడ్డి రవీందర్ రెడ్డి, కోశాధికారి దాసరి కోటేశ్వర్, ట్రస్మా నియోజకవర్గ ఇంచార్జి బద్దుల రాజ్ కుమార్, మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

